ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 31 | గురువారం 30 అక్టోబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +


మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

## నష్టం తగ్గించాం

### తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో నిత్యావసరాల పంపిణీ..
### ముందస్తు చర్యలతో నష్టాన్ని తగ్గించగలిగాం..
### ఇదే పద్దతిలో నష్టాన్ని అంచనా వేసి ముందుకు సాగాలి..
### మంత్రులు, అధికారులతో సిఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్..



**అమరావతి, అక్టోబర్ 29 :**
తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు నిత్యావసర సరకులు అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కలెక్టర్లు, అధికారులు, మంత్రులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. తుపాను నష్టం అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులు, మంత్రులకు సూచనలు చేశారు. సమర్థంగా వ్యవహరించి నష్ట నివారణ చర్యలు చేపట్టాం. సీఎం నుంచి సచివాలయం సిబ్బంది వరకు అందరం టీమ్‌గా పనిచేశాం. కష్టకాలంలో బాధితుల కోసం పనిచేసినప్రతిఒక్కరికీ అభినందనలు. మరో రెండు రోజులు ఇలానే పనిచేస్తే.. మరింత ఊరట ఇవ్వగలం. మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలన్నారు. (మిగతా 2లో)



# మునిగిన పంటలు
## రైతన్నలను నిండా ముంచిన మొంథా


- భారీగా మునిగిన వరి అరటి పంటలు..
- కళ్లముందే కొట్టుకుపోయిన చేతికొచ్చిన పంటలు..
- పంటలపై ఆశలు వదులుకోవాల్సిందే..
- నష్టం అంచనాకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు
- 20 వేల ఎకరాల్లో వరి ఉద్యాన పంటలు నీటిపాలు
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన సిఎం చంద్రబాబునాయుడు



**అమరావతి, అక్టోబర్ 29 :**
మొంథా.. రాష్ట్రాన్ని వణికించింది, ప్రజలను భయకంపితుల్ని చేసింది. ఎడతెరిపి లేని వర్షాలతో నష్టాన్ని మిగిల్చింది. ప్రభుత్వం ముందస్తుగా అప్రమత్తమవగా ప్రాణ నష్టాన్ని తగ్గించారు గానీ ప్రకృతి విపత్తు నుంచి పంటల్ని ఎవరూ కాపాడలేరు. ఆరుగాలం శ్రమించి సాగుచేసిన పంటలను మొంథా ముంచెత్తింది. కురిసిన వర్షాలకు కళ్లముందే పంటలు నీటిమునిగి కొట్టుకుపోయాయి. బరువెక్కిన గుండెలతో చూస్తూ ఊరికే వుండటం తప్పా ఏమీ చేయలేని దుస్థితి. వేల ఎకరాల్లో వరి, ఉద్యాన పంటలు సాగు చేసిన రైతన్నల ఆశలు అడియాశలయ్యాయి. కోట్ల రూపాయల విలువచేసే పంటలు గల్లంతయ్యాయి. అరటిపంటలు నేలకొరిగాయి. ప్రకృతి ఛిద్రం చేసిన రైతన్నల బతుకులకు ప్రభుత్వమే ఊపిరిపోయాలి. రైతన్నలు దిగులు చెందొద్దని అవసరమైతే కేంద్రాన్ని పరిహారం అడుగుతామని రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు భరోసానిస్తోంది. పంట నష్టాన్ని అంచనావేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది.. (మిగతా 2లో)

## 48 గంటలు జాగ్రత్త

### తుఫాన్ ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు
### సత్వరంగా బురద, చెత్త తొలగింపు పనులు
### విద్యుత్ వ్యవస్థను వెంటనే పునరుద్దరించాలి
### పాముకాటు మందుతో పాటు ఔషధాలు సిద్దంగా ఉంచాలి
### కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ లో మంత్రి లోకేశ్ ఆదేశాలు



**అమరావతి, అక్టోబర్ 29 :**
మొంథా తుఫాను దృష్ట్యా వచ్చే 48 గంటల పాటు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. మొంథా తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం రాష్ట్ర సచివాలయంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. (మిగతా 2లో)

## భద్రాచలం వద్ద వాయుగుండం

### పలు జిల్లాల్లో జోరుగా వర్షాలు
### చేపలవేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు హెచ్చరిక



**అమరావతి, అక్టోబర్ 29 :**
మొంథా తీవ్ర తుపాను కాకినాడకు దక్షిణంగా నరసాపూర్‌కు సమీపంలో తీరం దాటిందని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర వాయువ్యదిశగా పయనిస్తూ క్రమంగా బలహీనపడి తీవ్ర వాయుగుండంగా మారి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను ఆనుకొని భద్రాచలం సమీపంలో కొనసాగు తుందని పేర్కొంది. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని స్పష్టం (మిగతా 2లో)

## యుద్ధ విమానంలో రాష్ట్రపతి

### రఫేల్ యుద్ద విమానంలో విహరించిన రాష్ట్రపతి,
### రాష్ట్రపతి ముర్ముతో శివాంగీ



**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 29 :**
రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. హరియాణా లోని అంబాలా వైమానిక స్థావరంలో దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్ము భారత వైమానికి దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ముందుగా భద్రతా దళాల నుంచి సైనిక వందనం స్వీకరించారు. ఫ్లైయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేసారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగీ సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించినట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు అప్పట్లో మార్మోగింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో (మిగతా 2లో)

## దేశ భవిష్యత్తు మన చేతుల్లోనే

### అవినీతి నిరోధకశాఖ సిఐ హమీద్ ఖాన్




**గుత్తి, అక్టోబర్ 29 :**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణ శివారులోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం విజిలెన్స్ అవేర్నెస్ క్యాంప్, ర్యాగింగ్ నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అవినీతి నిరోధక శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హమీద్‌ఖాన్ హాజరై మాట్లాడారు. "దేశాభివృద్ధి మనందరి చేతుల్లోనే ఉంది, అవినీతిని నిరోధించడం అంటే సత్యనిష్ఠతో జీవించడం, న్యాయాన్ని నిలబెట్టడం," అని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులతో ఆత్మీయంగా సంభాషించి, ర్యాగింగ్ వంటి చెడు అలవాట్లు సమాజంలో నైతిక విలువలను దెబ్బతీస్తాయని చెప్పారు. విద్యార్థులు మంచి పౌరులుగా మారి, స్వచ్ఛమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఏవో ఇంతియాజ్ బాషా, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల ధాన్యం తడవకూడదు



### ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయండి..
### అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం ఆదేశం..

**హైదరాబాద్, అక్టోబర్ 29 :**
మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో కూడా దాని ప్రభావం తీవ్రంగా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం దాటిన తుఫాన్ భద్రాద్రి కొత్తగూడం మీదుగా తెలంగాణలో ప్రవేశించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో వాయుగుండం ప్రభావంపై సీఎం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని.. దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల కల్లాల్లో ధాన్యం ఆరబోసినందున ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులనుసీఎం ఆదేశించారు. ధాన్యం, పత్తి (మిగతా 2లో)

## వర్షంతో నేలకొరిగిన వరిపంట

### మొంథా తుఫాను ప్రభావాన్ని పరిశీలించిన శాస్త్రవేత్తలు




**కొసిగి, అక్టోబర్ 29 :**
మొంథా తుపాను, వర్ష ప్రభావంతో నేలకొరిగిన వరిపంట పొలాలను వ్యవసాయ శాస్త్ర వేత్తలు బుధవారం పరిశీలించారు. కర్నూలు జిల్లా, కోసిగి మండల వ్యవసాయ అధికారి ఎం వరప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి. సుజాత , డా. వై . యస్. సతీష్ కుమార్, ఆదోని సహాయ వ్యవసాయ సంచాలకులు బి. బాలవర్ధి రాజు, వ్యవసాయ సిబ్బంది తో కూడిన బృందం సాతనూరు , తుమ్మిగనూరు గ్రామాలలో పంటలపై మొంథా తుఫాను ప్రభావాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు మూడు రోజుల నుంచి కురిసిన వర్షానికి వరి పంట నేలకొరిగిందన్నారు. అందుకు రైతులు వరిమళ్ళలో నీరు నిల్వకుండగా కాలువల ద్వారా బయటికి వెళ్లే మార్గం ఏర్పాటు చేసుకోవాలన్నారు. వరి పైరు కింద పడే అవకాశం ఉన్నచోట పనులుగా కట్టినట్లయితే పైరు కిందపడి నీటిలో తడవకుండా ఉంటుందని, మెషిన్ తో కోత కూడా సరిగా చేసుకోవచ్చని తెలిపారు. బిపిటి 5204 రకము కోత దశలో ఉన్నట్లయితే ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు మొలక రాకుండా రంగు మారకుండా ఉండటానికి లీటర్ నీటికి 1 మిల్లీలీటర్ ప్రొపి (మిగతా 2లో)

## మొంథాతో తీవ్ర నష్టం

- పెనువిపత్తును మిగిల్చిన మొంథా తుపాను..
- ఆస్తి నష్టం తగ్గేలా చర్యలు తీసుకున్నాం..
- పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలకు భారీదెబ్బ..
- నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ఆదుకుంటాం..
- సత్వర నివేదికలు సిద్దం చేసి కేంద్రానికి పంపిస్తాం..
- పునరావాస కేంద్రంలో ప్రజలను పరామర్శించిన చంద్రబాబు..
- ఏరియల్ సర్వే ద్వారా పరిస్థితిని సమీక్షించిన సిఎం...

**కోనసీమ, అక్టోబర్ 29 :**
మొంథా తుపాను పెనువిపత్తని.. రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఆయన ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం రోడ్డుమార్గంలో వెళ్లి అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవులో పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, తుపాను బాధితులను పరామర్శించారు. బాధితులకు నిత్యావసరాలు, పరిహారం అందించారు. ఈ సందర్భంగా సీఎం మీడియాతో మాట్లాడుతూ..మొంథా తుపానుపై ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం. గతంలో తుపానుల సమయంలో పనిచేసిన అనుభవం నాకు ఉంది. ముందు జాగ్రత్తలు తీసుకుని ప్రాణనష్టం లేకుండా చూశాం. ఆస్తి నష్టం కూడా చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం. పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షం నమోదైంది. ఆస్తి నష్టంపై నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటాం. కౌలు రైతులకు పరిహారం అందిస్తాం. మత్స్యకారులు, చేనేత కార్మికులకు అదనంగా 50 కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నాం అని సీఎం తెలిపారు. మొంథా తుఫాను ప్రభావం వల్ల ఏపీలో పలు జిల్లాల్లో (మిగతా 2లో)





# మునిగిన పంటలు



(మొదటి పేజీ (తరువాయి))

మొంథా తుఫాన్ వరి, ఉద్యాన పంటలను సాగుచేసిన రైతులను నిండా ముంచేసింది. భారీ వర్షాలకు ఈదురుగాలులు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేపల్లె, తెనాలి ప్రాంతాల్లో వేల ఎకరాల్లో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. వరుసగా వర్షం కురుస్తుండంతో పంటపై రైతులు ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కళ్ల ముందే పంట నాశనం అవుతుండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్నారు. తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వరి పంటలకు అపార నష్టం వాటిల్లింది. చేతికి అంది వచ్చిన సమయంలో వరి పంట నేలకొరిగింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరానికి 30 వేల నుండి 40 వేల రూపాయల వరకు నష్టం వాటిన్నట్టు వాపోతున్నారు. ఎకరానికి 40 బస్తాలు వచ్చే దిగుబడి ఇప్పుడు 10 నుండి 20 బస్తాలు మాత్రమే వచ్చే పరిస్థితి నెలకొందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా ఉద్యాన పంటలు సాగుచేసిన రైతన్నలూ ఆందోళనకు గురవుతున్నారు. అరటి తదితర పంటలన్నీ నీట మునిగి తీవ్ర నష్టాన్ని మిగిల్చాయని రైతన్నలకు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఇప్పటికి వరి, ఉద్యాన పంటలు సుమారు 20వేల ఎకరాల్లో పంటలు మునిగినట్లు అధికారులు అంచనా వేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మొంథా తుఫాను కారణంగా పంటల నష్టాన్ని అంచనా వేసేందుకు ప్రభుత్వం ప్రత్యే బృందాలను ఏర్పాటు చేసింది.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, ఓడలరేవులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తుఫాన్ బాధితులను పరామర్శించారు. పునరావాస కేంద్రంలోని నిర్వాసిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, 25 కేజీల బియ్యం, ఒక్కో కుటుంబానికి రూ.3 వేల చొప్పున సాయం అందించారు. అనంతరం అరగట్లపాలెం, బెండమూరులంక గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను సీఎం చంద్రబాబు పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లిన మంత్రి అచ్చెన్నాయుడు పూర్తి స్థాయిలో నష్టాన్ని అంచనావేసి ప్రతి రైతును ఆదుకుంటామని భరోసా కల్పించారు. కాగా మొంథా తుఫాను ప్రభావం వున్న ఉభయ గోదావరి జిల్లాలతోపాటు శ్రీకాకుళం, కాకినాడ, ఒంగోలు, క్రిష్ణా, ప్రకాశంలతో పాటు రాయలసీమలోని కొన్ని జిల్లాల్లో కూడా పంటలు దెబ్బతిన్నట్లు సమాచారం రాష్ట్ర వ్యాప్తంగా తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలను అంచనావేసి రైతన్నలకు కచ్చితంగా ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# 48గంటలు జాగ్రత్త

(మొదటి పేజీ (తరువాయి))

ఈ సమావేశంలో హోంమంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ సీఎస్ కె.విజయానంద్, ఆర్టీజీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకి మంత్రి లోకేష్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో గృహాలు, వాణిజ్య సముదాయాలకు వందశాతం విద్యుత్‌ను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించాలన్నారు. వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువగట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పాముకాటుకు ఉపయోగించే ఔషధాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మత్స్యకారులు, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యావసర సరకులను పంపిణీ చేయాలని తెలిపారు. వర్షాలతో రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించాలని నిర్దేశించారు. మొంథా తుఫాను ప్రభావంతో జరిగిన ప్రాణనష్టం, దెబ్బతిన్న నిర్మాణాలను అధికారులు నివేదించాలని సూచించారు. వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువగట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పాముకాటుకు ఉపయోగించే యాంటీ వీనం ఔషధాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్స్యకారులు, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యావసర సరకులను వెంటనే పంపిణీ చేయాలని మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు.

# నష్టం తగ్గించాం

(మొదటి పేజీ (తరువాయి))

ప్రభుత్వం ఏం చేసిందో చెబుతూ సమస్యలు ఉంటే అడిగి తెలుసుకోవాలి. వివిధ విభాగాల్లో నష్టం అంచనా వేసి కేంద్రానికి నివేదిక అందించాలి. తుపానును నివారించలేం.. ముందు జాగ్రత్తతో చాలా వరకు నష్టాన్ని నివారించగలిగాం. కలెక్టర్లు, అధికారులు రియల్ టైమ్ సమాచారం తెప్పించుకున్నారు. ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది బాగా పనిచేశారు. చెట్లు కూలితే, విద్యుత్ తీగలు తెగిపడినా యుద్ధ ప్రాతిపదికన తొలగించారు. మున్సిపాలిటీల్లో డ్రెయిన్ల శుభ్రం వల్ల ముంపుబారిన పడకుండా చేశాం. దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు 10 వేల మందిని అందుబాటులో ఉంచాం. ఇవాళ మధ్యాహ్నానికి సాధారణ స్థితి ఏర్పడుతుంది. తుపాను కారణంగా ఇద్దరు చనిపోయారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అందుబాటులో ఉంటే ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుంది. మన చర్యలతో ప్రభుత్వంపై ప్రజలకు భరోసా పెరిగిందని చంద్రబాబు తెలిపారు. ఇకపోతే మొంథా తుఫాన్ కారణంగా ఇళ్లు విడిచి పునరావాస కేంద్రాలకు చేరిన కుటుంబాలకు రూ.3 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మొంథా సైక్లోన్ స్పెషల్ స్కేల్ ఆఫ్ అసిస్టెన్స్‌గా ప్రభుత్వం ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. ఈ మేరకు స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# భద్రాచలం వద్ద వాయుగుండం

(మొదటి పేజీ (తరువాయి))

చేసింది. భారీ వర్షాలు పడుతాయని ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ, అల్లూరి, అనకాపల్లి, ఏలూరు, పశ్చిమగోదావరి, గుంటూరు, బాపట్ల, కర్నూలు, కడప, నెల్లూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. కోస్తా జిల్లాల్లో గంటకు 60 నుంచి 70 గరిష్టంగా 80 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వెల్లడించింది. తీరం వెంబడి గంటకు 45 నుంచి 55 గరిష్టంగా 65 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లారాదని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాష్ట్రంలో అన్ని పోర్టులలో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేసింది. పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రేపు ఉత్తరాంధ్రలోని అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

# నేలకొరిగిన వరిపంట

(మొదటి పేజీ (తరువాయి))

కొనజోల్ లేదా లీటర్ నీటికి 2 మిల్లీలీటర్ హేక్సకొనజోలు తెగులు మందును పిచికారి చేయాలన్నారు.నీట మునిగిన పంటను సంరక్షించుకునేందుకు మొలక రాకుండా లీటర్ నీటికి 50 గ్రాములు చొప్పున కళ్ళు ఉప్పుని కరిగించిన ద్రావణాన్ని పిచికారి చేయాలని తెలిపారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ప్రభుత్వ మద్దతు ధరతో పత్తి కొనుగోలు జరుగుతుందని కార్పొరేషన్‌కి పత్తి అమ్మాలనుకునే రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి నట్లయితే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చుని అలాగే ఎక్కడైనా పంట నష్టం వాటినట్లయితే సంబంధిత రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుమ్మిగనూరు గ్రామ సర్పంచ్ వి.ఈరన్న, గ్రామ పెద్దలు వి.గోపాల్ , రంగస్వామి , హనుమేష్ వ్యవసాయ సిబ్బంది మధు, హనుమంతు నాయక్ , వీఆర్వో అలీఫ్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం తడవకూడదు

(మొదటి పేజీ (తరువాయి))

కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ప్రభావం ఎక్కువగా ఉండటంతో పాటు.. హైదరాబాద్, ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నందున అన్ని శాఖలఅధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గోల్కొండ, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం.. పలు రైళ్లను దారి మళ్లించినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని... కలెక్టర్లు ఆయా బృందాలకు దిశా నిర్దేశర చేయాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో ప్రజల నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులపై జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంటనే స్పందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని.. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు.పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించా లన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షించాల న్నారు. వర్షం నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# యుద్ధ విమానంలో రాష్ట్రపతి



(మొదటి పేజీ (తరువాయి))

దాయాది పాకిస్థాన్ సోషల్ మీడియాలో విపరీతంగా అసత్య ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే భారత్‌కు చెందిన రఫేల్ సహా పలు యుద్ధ విమానాలను నేలకూల్చామని, ఓ మహిళా పైలట్‌ను బంధించామని పాక్ అబద్దాలు ప్రచారం చేసింది. ఈ ప్రచారాన్ని భారత్ అప్పట్లోనే ఖండించింది. దీంతో నాడు శివాంగీ సింగ్ పేరు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇప్పుడు ఆమెతో రాష్ట్రపతి ముర్ము ఫొటో దిగడంతో శివాంగీ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె కోసం నెటిజన్లు శోధిస్తున్నారు. సింగ్ స్వస్థలం వారణాసి. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె.. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం లో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌సీసీలో చేరారు. ఆపై 2016లో ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. చిన్నతనం నుంచీ పక్షిలా ఆకాశంలో ఎగరాలని కలలు కన్న ఆమె.. ఎప్పటికైనా పైలట్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశ యుద్ధ విమాన పైలట్లుగా నియమితులైన మోహనా సింగ్, భావనా కాంత్, అవనీ చతుర్వేది స్ఫూర్తితో పైలట్‌గా శిక్షణ తీసుకున్నారు. 2017లో రెండో దశ యుద్ధ విమాన పైలట్లలో ఒకరిగా ఎంపికైన శివాంగీ.. మిగ్-21 బైసన్ యుద్ధ విమానాలు నడపడంలో ప్రావీణ్యం సాధించారు. మిగ్ ఫైటర్ జెట్లు నడిపిన అనుభవంతోనే 2020లో దేశంలోనే అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నారు. అప్పటి నుంచి అంబాలా ఎయిర్‌బేస్‌లోని 'గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్ బృందంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2022లో జరిగిన గణతంత్ర వేడుకల్లో 'భవిష్యత్తు కోసం భారత వైమానిక దళం రూపాంతరం చెందుతోంది' అనే థీమ్‌తో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకటంలో రఫేల్ ÷టైర్ జెట్ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటంపై శివాంగి సింగ్ సెల్యూట్ చేస్తూ కనిపించారు. గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న రెండో పైలట్‌గా ఘనత సాధించారు. ఆ సమయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా 'రఫేల్ రాణి' అంటూ చేసిన పోస్ట్ ఆకట్టుకుంది.

# మొంథాతో తీవ్ర నష్టం



(మొదటి పేజీ (తరువాయి))

పంటలు దెబ్బతిన్నాయి. తుఫాను కారణంగా చేతికి అందివచ్చిన పంట పాడైపోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మొంథా తుఫాను వల్ల జరిగిన ప్రాథమిక నష్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగారు. ఈ సందర్భంగా మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతులని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే రెండు రోజుల్లో అధికారులు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో శరవేగంగా అధికారులు పంట నష్టంపై వివరాలు తెలుసు కుంటున్నారు. అయితే, ప్రాథమిక అంచనాలు వచ్చాక కేంద్ర ప్రభుత్వానికి నివేదించనుంది ఏపీ ప్రభుత్వం. 249 మండలాలు, 48 మున్సిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాను ప్రభావం ఉందని అధికారులు గుర్తించారు. మొంథా తుఫానుతో ఏపీలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారని అధికారులు తెలిపారు. మొంథా తుఫానుతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పంట నష్టంపై అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. జిల్లాలో పంటలు భారీగా దెబ్బతిన్నాయని చెప్పుకొచ్చారు. 10 వేల హెక్టార్లలో వరిపంట దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. 5 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం కలిగినట్లు అధికారులు గుర్తించారు. అలాగే, రెండు వేల ఎకరాల్లో రొయ్యల చెరువులు నీట మునిగాయని అధికారులు తెలిపారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బాధితుల కోసం ప్రోటోకాల్‌ను పక్కనపెట్టారు. అల్లవరం మండలంలోని ఓడరేవుల సమీపంలో ఉన్న పునరావాస శిబిరాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. పునరావాస బాధితులకు 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. దాదాపు అరగంట సేపు పునరావాస శిబిరంలోనే గడిపారు. పునరావాస శిబిరంలో వసతుల కల్పనపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. అరగట్ల పాలెం, బెండమూరు లంక గ్రామాల్లో నీట మునిగిన పొలాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. రైతులను కలిసి మాట్లాడి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు. డ్రైనేజీ, గుర్రపు డెక్క సమస్య ఉందని, వాటిని క్లియర్ చేయాలని రైతులు ముఖ్యమంత్రిని కోరారు. రైతులు చెప్పిన విధంగా డ్రైన్లను క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

### అధికారులతో సమీక్షించిన మంత్రి అచ్చన్న

అమలాపురం.... మొంథా తుపాను తీవ్రత ఊహించినంతగా లేకపోయినప్పటికీ విద్యుత్తు సరఫరా, రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగించిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం అమలాపురం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. ఈదురు గాలుల వల్ల కోనసీమ జిల్లావ్యాప్తంగా 300 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, వాటి పునరుద్ధరణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 134 కిలోమీటర్ల మేర రహదారులపై నేలకొరిగిన భారీ వృక్షాలను తొలగించి రాకపోకలు పునరుద్ధరించినట్టు చెప్పారు. ఆర్టీసీ బస్సుల రాకపోకలు యథావిధిగా సాగించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 400 పునరావాస కేంద్రాలు నిర్వహించి 10,150 మందికి ఆశ్రయం కల్పించినట్టు చెప్పారు. వీరిలో కుటుంబానికి రూ.3 వేల చొప్పున, ఒంటరి సభ్యులకు రూ.1000 చొప్పున పరిహారం పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. గత ఐదు రోజులుగా సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు, చేనేత కార్మికులకు కుటుంబానికి 50 కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేయాలని సీఎం ఆదేశించారని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాల్లో వరి పంట నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేసినట్టు చెప్పారు.

# అశాస్త్రీయంగా జిల్లాల విభజన

**నాడు రాజకీయ లబ్ధి కోసం జిల్లాల ఏర్పాటు**

**పరిపాలనకు అనుగుణంగా మార్పులు,చేర్పులు**

**కేబినేట్ సబ్‌కమిటీ మరోమారు భేటీ**

**వివరాలు వెల్లడించిన మంత్రులు అనగాని, నారాయణ,నాదెండ్ల**



**అమరావతి, అక్టోబర్ 29 :**

గత వైసీపీ ప్రభుత్వం అశాస్త్రీయంగా జిల్లాలని పునర్విభజించిదని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు చేశారు. జగన్ హయాంలో రాజకీయంగా లబ్ధి పొందేందుకు జిల్లాలు పునర్విభజించిదని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో పరిపాలన సౌలభ్యం ఉండేలా తాము చర్యలు తీసుకున్నామని చెప్పుకొచ్చారు. పరిపాలన సక్రమంగా జరిగేలా జిల్లాలు పునర్విభజనలో మార్పులు, చేర్పులు చేశామని స్పష్టం చేశారు. సోమవారం లేదా మంగళవారం మరోసారి సమావేశమై తుది నివేదిక సిద్ధం చేసి సీఎం చంద్రబాబుకి ఇస్తామని పేర్కొన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణపైరాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ బుధవారం సచివాలయంలో సమావేశమైంది. ఈ సమావేశానికి మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. సీఎం చంద్రబాబుతో మంగళవారం మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. సీఎం చంద్రబాబు ఇచ్చిన సూచనలపై అధికారులతో మంత్రులు చర్చించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. జిల్లాల విభజనతో ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీని నెరవేర్చే విధంగా ఇచ్చిన నివేదికపై సీఎం చంద్రబాబు కొన్ని మార్గదర్శ కాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వాటితోపాటు కమిటీలో ఉన్న మంత్రులు ఇచ్చిన సూచనలను కూడా కూలంకుషంగా చర్చించామని పేర్కొన్నారు. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజక వర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని నిర్ణయించామని అన్నారు. మరోసారి ఈ విషయంపై సమావేశమై నివేదికను రూపొందించి సీఎంకు అందజేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.అమరావతి రైతులకు ప్లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్లపై కొందరూ అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ ఫైర్ అయ్యారు. సోషల్ మీడియాలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. రైతులకు రిటర్నబుల్ ప్లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ దాదాపు తుది దశకు చేరుకుందని వివరించారు. ల్యాండ్ పూలింగ్ కింద 30,635 మంది రైతులకు 34,911.23 ఎకరాలు కేటాయించాల్సి ఉందని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకూ 2,727 మంది రైతులకు 3,188 ఎకరాల్లో కేటాయింపు పూర్తయిందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఇంకా 991 మంది రైతులకు 719 ఎకరాలు మాత్రమే ప్లాట్‌లు కేటాయించాల్సి ఉందని తెలిపారు. రిటర్నబుల్ ఎలాట్‌మెంట్ ఇంకా 2501 మందికి 8441 ప్లాట్‌లు జిస్ట్రేషన్ చేయాల్సి ఉందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం చేయబోయే జనగణనకు ముందే జిల్లాల పునర్వ్యవస్థీకరణ నివేదిక ఇస్తామని పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. ఈ సమయాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని అధ్యయనం చేసి నివేదిక ఇస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# కూలిన బ్రహ్మంగారి ఇల్లు



**బ్రహ్మంగారి మఠం, అక్టోబర్ 29 :**

భారీ వర్షాలకు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నివాస గృహం మంగళవారం రాత్రి కుప్పకూలింది. కడప జిల్లా కందిమల్లయ్యపల్లె గ్రామంలో ఉన్న ఆయన ఇల్లు దక్షిణ వైపు గోడ కూలిపోయింది. 1979, 1982లో ముగ్గురు యాత్రికులు పాత ఇంటి స్థానంలో గదులు, వరండాను రాతి కట్టడంతో నిర్మించారు. గోడ కూలిపోవడానికి మఠం అధికారుల నిర్లక్ష్యమే కారణమని యాత్రికులు విమర్శిస్తున్నారు. టోకెన్ రూపంలో యాత్రికుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారే తప్ప కనీసం మరమ్మతులు కూడా చేయించకపోవడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# భగవద్గీతను అవమానించిన మడకశిర ఎమ్మెల్యే



**కణేకల్, అక్టోబర్ 29 :**

శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో జరిగిన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మడకశిర శాసనసభ్యుడు ఎంఎస్ రాజు హిందూలు పవిత్రగా భావించే గ్రంథం భగవద్గీతను ఉద్దేశించి ప్రసంగిస్తూ మన బతుకులు భగవద్గీత మార్చదని అవహేళనగా ప్రసంగించడం హిందువులను అవమానించినట్లే అని కణేకల్ విశ్వహిందూ పరిషత్ ప్రకండ అధ్యక్షుడు డోన్ రవిచంద్ర ఖండించారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆయన భగవద్గీ గురించి అలా మాట్లాడటం హిందువుల మనోభావాలను కించపరచడమేనన్నారు. అలాంటి వ్యక్తిని టిడిడి బోర్డు పదవినుంచి వెంటనే తొలగించాలన్నారు. అదేవిధంగా యావత్ హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. హిందువుల ఓటు బ్యాంకు తో గెలిచి హిందూ ధార్మిక సంస్థ టీటీడీ లో మెంబెర్ గా ఉంటూ హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడడం విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలను ఎంతో బాధకు, విస్మయానికి గురి చేసిందన్నారు. ఎమ్మెల్యే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పని పరిస్థితుల్లో విశ్వహిందూ పరిషత్ తరపున నిరసనలు చేపడుతామన్నారు. శాసనాలు చేసే శాసనసభ్యులు ఈ విధంగా పబ్లిక్ మీటింగుల్లో యావత్ ప్రపంచానికి దిక్సూచి అయిన భగవద్గీతను కించపరుస్తూ మాట్లాడడం హేయమన్నారు. ఇలా శాసనసభ్యులు మాట్లాడటం తో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ కార్యదర్శి బారిక నాగరాజు, బజరంగ్దళ్ సంయోజన రాచర్ల రమేష్, కోశాధికారి కురువ మణికంఠ, బజరంగ్దళ్ కార్యకర్త పంచాంగం అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 1న చలో హైదరాబాద్ విజయవంతం చేద్దాం

**గుత్తి, అక్టోబర్ 29:**
సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై దాడిని నిరసిస్తూ నవంబర్ ఒకటవ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమానికి గుత్తి మండలంలోని మాదిగలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో గుత్తి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అత్యున్నతమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ దళితుడు కావడం వల్లనే అతనిపై దాడి జరిగిందన్నారు.దాడిని నిరసిస్తూ ఒకటో తారీఖున హైదరాబాదులో నిర్వహించే తలపెట్టిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొనటానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు.వీరన్న. సత్య.. వీరాంజనేయులు. మద్దిలేటి. నగేష్. అయ్యప్ప. బేతాపల్లి చంద్ర. లక్ష్మీనారాయణ. సుధీర్ కుమార్.సత్య. రాము .కుళ్లాయప్ప రామకృష్ణ.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



చలో హైదరాబాద్ వాల్ పోస్టర్లు విడుదల చేస్తున్న ఎంఆర్పీఎస్ నాయకులు

## పోలీసు అమర వీరుల సేవలు మరువలేనివి
### ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి..

**తాడిపత్రి, అక్టోబర్ 29:**
పోలీసు అమర వీరుల సేవలు మరువలేనివని తాడిపత్రి అడిషనల్ ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి పేర్కొన్నారు. స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం మెడికల్ క్యాంప్ ను ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి విలేఖరులతో మాట్లాడుతూ పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ నందు బ్లడ్ డొనేషన్ క్యాంపు, మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్స్ టీమ్ బ్లడ్ డొనేషన్ క్యాంపు, అల్ట్రాటెక్ సిమెంట్ టీమ్ అఫ్ డాక్టర్స్ మెడికల్ క్యాంప్ నిర్వహిస్తారని తెలిపారు. మెడికల్ క్యాంప్ నందు షుగర్, బీ.పీ, ఈ.సీ.జీ, సీ.బీ.సీ టెస్ట్స్, జెనరల్ చెకప్ ఉచితంగా చేసున్నారని తెలిపారు. తాడిపత్రి సబ్ డివిజన్ పోలీసులు, అధికారులు, ప్రజలు సహకరించారని, తనకు ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ, రూరల్ సీఐలు ఆరోహణ రావు, శివ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.



మెడికల్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న రోహిత్ కుమార్ చౌదరి

## గుత్తిలో పోలీసుల కొవ్వొత్తుల ర్యాలీ

**గుత్తి, అక్టోబర్ 29:**
గుత్తిలో బుధవారం రాత్రి పోలీసులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని సీఐ రామారావు ఎస్ఐ సురేష్ ల ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల్లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా గాంధీచౌక్ కొరకు కొనసాగింది. అక్కడ మనవహారంగా ఏర్పడి పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం వర్ధిల్లాలి పోలీసుల త్యాగాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు



మానవహారంగా ఏర్పడిన పోలీసులు . క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

## ముగిసిన సర్పంచులు, కార్యదర్శుల రెండు రోజుల శిక్షణ


**ఆత్మకూరు, అక్టోబర్ 29**
మండల పరిషత్ కార్యాలయములో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు, ఇంజనీరింగ్ సహాయకులకు స్వంత ఆదాయ వనరులు పెంపుదలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి లక్ష్మీనరసింహ ప్రతి శాఖలోనూ స్వంత ఆదాయ వనరులు ఎలా సమకూర్చుకోవాలి అనే అంశంపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో పరిపాలనా అధికారి నాగ కృష్ణయ్య, డిప్యూటీ ఎంపిడిఓ సాదిక్ వలి, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు మరియు ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.



సిబ్బందికి శిక్షణ ఇస్తున్న దృశ్యం. శిక్షణలో పాల్గొన్న సిబ్బంది

## వివిధ అలంకరాల్లో దర్శనమిచ్చిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

**తాడిపత్రి, అక్టోబర్ 29:**
పెన్నా నది పరివాహక ప్రాంతంలో వెలిసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీక మాసం 8వ రోజున బుధవారం బుధాష్టమిని పునస్కరించుకొని ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి వివిధ అలంకరణలతో దర్శనమిచ్చారు. ఉదయం బిల్వ పత్రాలతో అలంకరణతోను, మధ్యాహ్నం వివిధ రకాల సుందర పుష్పాలతో అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దర్శనమిచ్చారు. సాయంత్రం సింహాసనం అధిష్టించి స్త్రీశక్తి సహిత నీలకంఠేశ్వర స్వామి అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఎన్నడు లేనివిధంగా ఈ కార్తీకమాసంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి వారి అలంకరణలు చూపరులను కనువిందు చేస్తున్నాయని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.



వివిధ అలంకరాల్లో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

### పాఠశాల అభివృద్ధికి
## పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుల చేయూత

### పాఠశాల వరండా పైకప్పు నిర్మించేందుకు రూ. 1.60 లక్షల వితరణ..

**బెళుగుప్ప, అక్టోబర్ 29:**
బెళుగుప్ప మండలం పరిధిలోని కోనంపల్లి ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధి పనుల కోసం పాఠశాల పూర్వ విద్యార్థులు గూడూరు నరసింహప్ప కుమారులు గూడూరు హరికృష్ణ యాదవ్,గూడూరు శరత్, ఈజీఎస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు ప్రమీలమ్మ కలసి 1.60 లక్షల రూపాయల వితరణ చేశారు. కోనంపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఆరుబయట ముందు భాగంలో వరండా పైకప్పు నిర్మించుటకు విరాళం ప్రకటించారు. అందులో భాగంగా బుధవారం వరండా పైకప్పు నిర్మాణం లో భాగంగా గూడూరు హరికృష్ణ యాదవ్ కుటుంబం మొదటి విడతగా 50 వేల రూపాయలు, ఏజిఎస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు ప్రమీలమ్మ గారు మొదటి విడతగా 70 వేల రూపాయలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యాయ బృందానికి చెక్కు రూపంలో అందజేశారు. వరండా నిర్మాణమునకు అయ్యే మిగిలిన ఖర్చు పని ప్రారంభం ముందుగానే చెల్లిస్తామని దాతలు తెలియజేశారు.పాఠశాల విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి పాఠశాల ఆరుబయట వరండా నిర్మాణానికి విరాళం ప్రకటించిన దాతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ నాయక్ మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ఆదర్శనీయమన్నారు.



రూ. 50 వేల చెక్కు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ నాయక్‌కు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు, గూడూరు హరికృష్ణ యాదవ్ కుటుంబ సభ్యులు



రూ. 70 వేల చెక్కును ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ నాయక్‌కు అందజేస్తున్న ఏజిఎస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ప్రమీలమ్మ

## నాగబాబు పార్టీలో ఉన్నతంగా ఎదగాలి

### ఘనంగా నాగబాబు జన్మదిన వేడుకలు ..

**పామిడి, అక్టోబర్ 29:**
జనసేనపార్టీలో ప్రధాన కార్యదర్శిగా నియమితులై కీలకంగా మారిన ఎమ్మెల్సీ నాగబాబు రాజకీయంగా ఉన్నతంగా ఎదగాలని పార్టీ నాయకులు కత్రిమల సుబ్బు ఆకాంక్షించారు. జనసేనపార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోదరుడు ఎమ్మెల్సీ నాగబాబు జన్మదినోత్సవ వేడుకలకు పురష్కరించుకుని బుధవారం పార్టీ నాయకులు కత్రిమల సుబ్బు అధ్వర్యంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జనసైనికులు కేకును కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్బంగా కత్రిమల సుబ్బు మాట్లాడుతూ జనసేనపార్టీలో నాగబాబు ఒక పవర్ సెంటర్ గా ఎదుగుతూ పార్టీలో ఉన్న సమస్యలను పరిష్కరించటంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అధినేత పవన్ కళ్యాణ్ కు స్వయాన సోదరుడైన నాగబాబు ఏరోజూ పార్టీపై తన వ్యక్తిగత పెత్తనాన్ని చెలాయించిన దాఖాలాలు లేవన్నారు. అద్యక్షుల వారి ఆదేశాల మేరకే పార్టీలో పని చేస్తున్నానని మొదటి నుండి చెప్పుకుంటూ వచ్చిన నాగబాబు అనేక రకాలైన ఇబ్బందులు, వత్తిళ్ళను ఎదుర్కొని అధినేత వద్దకు వెళ్ళలేనటువంటి వారికి కేరాఫ్ అడ్రసుగా మారారని తెలియజేశారు. పార్టీ అభ్యున్నతికి అహోర్నిశలు శ్రమిస్తూ జనసైనికుల సంక్షేమానికి పాటుపడుతున్న నాగబాబుకు దేవుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు అడ్వకేటు సతీష్, వడ్డే రాము, లాలుస్వామి, షేక్షావలి, జమీర్, ఖజా, సూర్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ నాగబాబు జన్మదినోత్సవం కేకు కట్ చేస్తున్న కత్రిమల సుబ్బు

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

**గుత్తి, అక్టోబర్ 29:**
కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రైవేట్ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రెండవ రోజైన బుధవారం నాడు గుత్తి మండలంలోని వివిధ గ్రామాల్లో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. గుత్తి మండల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైజీరియా రెడ్డి గుత్తి మండలం ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి లు హాజరయ్యారు. గుత్తి మండల పరిధిలోని శ్రీపురం బసి నేపల్లి, బసినేపల్లి తండా తదితర గ్రామాల్లో వైఎస్ఆర్సిపి నాయకులు కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పిపిపి విధానం ద్వారా సామాన్య మధ్య తరగతి పిల్లలు వచ్చినతమైన వైద్య విద్యను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి మండల వైఎస్ఆర్సిపి నాయకులు మధుసూదన్ రెడ్డి, గంగరాజు సీనియర్ నాయకులు హుస్సేన్ పీరా గోవర్ధన్ రెడ్డి గురు ప్రసాద్ యాదవ్ ప్రవీణ్ కుమార్ యాదవ్ రంగస్వామి సివి రంగారెడ్డి రామ రంగారెడ్డి లతోపాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు



వివిధ గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు

## అంగన్వాడీల సెక్టార్ సమావేశాలు

### ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ్ కుమారి..

**యాడికి, అక్టోబర్ 29 :**
యాడికి, రాయలచెరువు గ్రామాల అంగన్వాడి సెక్టార్ సమావేశం బుధవారం నిర్వహించారు. యాడికిలోని కమ్మ వీధిలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ విజయ్ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. రాయల చెరువు గ్రామంలోని అంగన్వాడి కేంద్రం సెక్టార్ సమావేశం అంగన్వాడి సూపర్వైజర్ శంషాద్ బేగం ఆధ్వర్యంలో జరిగింది. గర్భిణీలు, చిన్నారులకు సమయానికి సరైన పోషకాహారం అందించడం, శుభ్రత, తండ్రులు తమ బిడ్డలను సంరక్షించేలా, ఆహారాన్ని తినిపించేలా అవగాహన కల్పించారు. పెరుగుదల పర్యవేక్షణలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల ఎత్తు, బరువు ఎలా గుర్తించాలి, కమ్యూనిటీ ఆధారిత తీవ్రమైన పోషకాహార లోపం, నిర్వహణ, ఆరోగ్యం, ు విపోషకాహార విద్య, సరైన తల్లిపాల పద్ధతులను ప్రోత్సహించడం, పిల్లలను ఆకలి పరీక్ష ద్వారా గుర్తించడానికి ఉపయోగించే ఒక నిర్ధారణ పద్ధతి, టిహెచ్ఆర్ బాలామృతం గురించి వివరించారు.
పోషకాహార లోపం నుండి సాధారణ స్థాయికి వచ్చిన పిల్లల తదుపరి పర్యవేక్షణ, సంరక్షణ, గర్భవతులు, పిల్లల తూకం తప్పనిసరిగా వేయాలని తదితర వాటిపై అంగన్వాడి సూపర్వైజర్లు విజయ్ కుమారి. శంషాద్ బేగం అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శంషాద్ బేగం. విజయ్ కుమారి అంగన్వాడీ కార్యకర్తలు హాజరైనారు.



అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కలిగిస్తున్న సూపర్వైజర్ విజయ్ కుమార్



హుండీలో నగదు లెక్కిస్తున్న దృశ్యం

## పొలిమేర పెద్దమ్మ ఆలయం హుండీ లెక్కింపు

**తాడిపత్రి అక్టోబర్ 29:**
స్థానిక మార్కెట్ యార్డ్ సమీపంలో వెలసిన పొలిమేర పెద్దమ్మ తల్లి ఆలయంలో బుధవారం హుండీ లెక్కింపు చేపట్టారు. తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆలయ కమిటీ సభ్యులు పొలిమేర పెద్దమ్మ ఆలయంలో ఉగాది ఉత్సవాల నుండి దసరా ఉత్సవాల వరకు భక్తులు సమర్పించిన హుండీని లెక్కించారు. భక్తులు సమర్పించిన 1,49,270 రూపాయలను హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు నందు డిపాజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు పాల్గొన్నారు.



కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా శ్రేణులు

## బోడాయపల్లెలో కోటి సంతకాల సేకరణ

**తాడిపత్రి, అక్టోబర్ 29:**
మండల పరిధిలోని బోడాయిపల్లి గ్రామం నందు బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి సూచనల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోడాయిపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్లకు అవగాహన కలిగిస్తున్న ఎస్సై వెంకటరమణ

## పోలీసు అమరవీరుల త్యాగాలను మరువం
### ఎస్సై వెంకట రమణయ్య..

**యాడికి, అక్టోబర్ 29 :**
పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా బుధవారం యాడికి చెన్నకేశవ స్వామి ఆలయం సమీపంలో ఎస్సై వెంకటరమణ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అమరవీరులను వారి త్యాగాలను మరిచిపోకూడదన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాల గురించి వివరిస్తూ ఆటో డ్రైవర్లకు సాధారణ ప్రజలకు పోలీసు అమరవీరుల సంస్మరణ గురించి తెలుపుతూ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని మందు తాగి డ్రైవింగ్ చేయవద్దని అధికలోడుతో ప్రయాణం చేయరాదు అంటూ సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు అంటూ ద్విచక్ర వాహనదారులు కూడా గమనించాలని ఎస్సై వెంకటరమణ అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ పవన్ కుమార్ రెడ్డి. సూరి సిబ్బంది ఆటో డ్రైవర్లు. ప్రజలు ద్విచక్ర వాహనదారులు తదితరులు పాల్గొన్నారు,

## 10న రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమంగా సి.పి. బ్రౌన్ జయంతి

**అమరావతి, అక్టోబర్ 29 :**
తెలుగు సాహిత్యానికి విశేష కృషి చేసిన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ (%జ్రూ%. బ్రౌన్) జయంతి అయిన నవంబర్ 10న ప్రతి సంవత్సరం రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగింది. రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక కమిషన్ విజ్ఞప్తి మేరకు, ప్రభుత్వం ఈ మహోన్నత వ్యక్తి జయంతిని నవంబర్ 10న ప్రతి సంవత్సరం రాష్ట్ర పండుగగా జరపాలని నిర్ణయించింది.

## నేడు పుస్తకావిష్కరణ సభ

**ఆత్మకూరు, అక్టోబర్ 29 :**
అనంతపురం నగరంలోని మూడవ రోడ్డులో జి.ఆర్ ఫంక్షన్ హాలులో గురువారం ఉదయం 10 గంటలకు తెలుగు ప్రాంతాలలో ఆర్ఎస్ఎస్, రాయలసీమ రాజకీయ రుషి పుస్తకముల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అనంతపురం విభాగ్ అధ్యక్షులు ఆర్.హిమకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఆర్ఎస్ఎస్ ప్రాంత కమిటీ సభ్యులు యుగంధర్ జీ హాజరవుతున్నారన్నారు. ఆర్ఎస్ఎస్, దేవిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి స్మారక సేవా సమితి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. సాహిత్య అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.


నరసప్ప మృతదేహానికి పూలమాల వేస్తున్న వి ఎం పాండురంగప్ప

## విశ్రాంత సర్వేయర్ నరసప్పకు నివాళులు

**అగళి, అక్టోబర్ 29:**
మండల పరిధిలోని హళ్లికెర పంచాయితీ లక్ష్మీపురానికి చెందిన రిటైర్డ్ సర్వేయర్ నరసప్ప బుధవారం స్వర్గస్తులు అయ్యారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికర సమితి కన్వీనర్ విఎం పాండురంగప్ప మృతుడు నరసప్ప బౌతిక కాయానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.

## అసెంబ్లీకి వెళ్ళనున్న హరే సముద్రం విద్యార్థిని శిరీష

**అగళి, అక్టోబర్ 29 :**
మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజుతో పాటు శాసన సభలో అడుగు పెట్టే అవకాశం హరే సముద్రం ప్రభుత్వ పాఠశాల



విద్యార్థిని శిరీషకు వచ్చింది. విద్యార్థులకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించాలన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన మేరకు 175 నియోజకవర్గాల నుండి విద్యార్థుల ప్రతిభను గుర్తించి అసెంబ్లీలో వారితో మాట్లాడే అవకాశం కల్పిస్తున్నారు. అందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా మడకశిరనియోజకవర్గం స్థాయిలో జరిగిన క్విజ్ పోటీలో విజేతగా సి ఆర్ శిరీష నిలిచింది. దీంతో శాసన సభ్యులు ఎం ఎస్ రాజుతో పాటు అసెంబ్లీ అడుగు పెట్టె అవకాశం దక్కింది.


ఆధార్ అప్‌డేట్ చేయించుకుంటున్న విద్యార్థులు

## విద్యార్థుల ప్రత్యేక ఆధార్ శిబిరానికి విశేష స్పందన

*ఎంఇఓ -2 చంద్రశేఖర్ నాయుడు..*

**అగళి, అక్టోబర్ 29 :**
విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఆధార్ అప్‌డేట్ శిబిరాలకు విశేష స్పందన వస్తోందని ఎంఈఓ - 2 చంద్రశేఖర్ నాయుడు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కోసం మండలంలోని అగళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇనగలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆధార్ అప్డేట్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరం అయిందని అన్నారు.విద్యార్థుల ఆధార్ లో ఏ తప్పులు ఉన్న కూడా సవరించుకోవడానికి అలాగే అప్డేట్ ఏమైనా ఉన్నా చేసుకోవడానికి విద్యార్థులకు ఇది సువర్ణ అవకాశమన్నారు. ఇప్పటికి దాదాపు మూడు రోజుల నుండి ఒక్కో శిబిరంలో ప్రతిరోజు 30,నుండి 40 మంది దాకా ఆధార్ అప్డేట్ చేయించుకుంటున్నట్లు తెలిసిందన్నారు. ఇంకనూ మండలంలో మిగిలిన విద్యార్థులు రేపటిలోగా ఆధార్లో ఏ తప్పులన్నా సరి చేయించుకోవాలని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ -2 చంద్రశేఖర్ నాయుడు తెలిపారు

## రైతులకు యూరియా పంపిణీ

**రొళ్ల, అక్టోబర్ 29 :**
రైతులకు సబ్సిడీతో యూరియా పంపిణీ చేసినట్లు మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గురుమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు రామక్రిష్ణ, ఏవో వెంకట బ్రహ్మం తెలిపారు.బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్ గురుమూర్తి,తెదేపా మండల కన్వీనర్ జి.కె ఈరన్న ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ సింగల్ విండో డైరెక్టర్ భరత్,చేతులు మీదుగా రైతులకు యూరియా పంపిణి చేశారు.ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయానికి 280 యూరియా బస్తాలు వచ్చినట్లు వారు తెలిపారు కేంద్ర ప్రభుత్వం రూ.1940 సబ్సిడీ పోను 280 రూపాయలకే రైతులకు ఎరువులు పంపిణీ చేస్తుందన్నారు.మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీపీఎస్ సీఈవో హనుమంతరాయప్ప నాయకులు యోగానంద్,వైస్ సర్పంచ్ ఎల్కోపల్లి రాజు,యూనిట్ ఇంచార్జ్ మీసేవ వెంకటేష్,బోర్ వెల్ రాజు,బ్యాంక్ బాలక్రిష్ణ సిబ్బంది తిప్పేస్వామి పాల్గొన్నారు.


రైతులకు ఎరువు పంపిణీ చేస్తున్న నాయకులు

## అగళి మండలంలో శాస్త్రవేత్తల బృందం పర్యటన


రాగి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

**అగళి, అక్టోబర్ 29 :**
మొంథా తుఫాను నేపథ్యంలో అగళి మండల పరిధిలోని ఇనగలూరు పంచాయతీ లో బుధవారం అనంతపురం జిల్లా వ్యవసాయ పరిశోధన స్థానం, రేకులకుంట శాస్త్రవేత్తలు భాస్కర్ రావు, లక్ష్మణ్ బుధవారం పర్యటించారని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా రాగి, కంది, ఉలవ, పత్తి, వక్క, కనకాంబరం, మేత జొన్న ఇతర పంటలను పరిశీలించి రైతులు పంట పొలాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు వరి, పత్తి, కంది, రాగి, ఇతర పంటలు పండిస్తున్న రైతులు తమ పొలాల్లో వర్షపు నీరు అధికంగా నిలువ ఉండకుండా చిన్న కాలువలు ఏర్పాటు చేసి వెంటనే నీరు తొలగించాలని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. పంటలకు తెగులు ఆశించకుండా ఒక ఎకరానికి ప్రోఫికొనజోల్ 25 ఈసి 200 ఎం ఎల్. లేదా హెక్సాకోనజోల్ 5 ఎస్పీ 400 ఎం ఎల్ మేర పిచికారి చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా పత్తి రైతులు వర్షం కురుస్తున్నప్పుడు పత్తి తీయరాదని,తర్వాత పత్తిని బాగా ఆరబెట్టిన తర్వాతే మార్కెట్ కు తరలించాలని సూచించారు.పత్తిలో కాయకుళ్ళు తెగులుకు ప్రాప్తి కోనజోల్ 1 ఎం ఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు.పూత,కాయలు రాలితే నాప్తలిన్ యాసిటిక్ యాసిడ్ 0.25 ఎం ఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు.రైతులు మొంథా తుఫాన్ నుంచి పంటలను కాపాడు కోవటానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చాలా క్లుప్తంగా వివరించారు.

అందులో భాగంగా రాగిలో అగ్గి తెగులు ఉన్నదని గమనించి దానికోసం హెక్సకొనజోలు 450 మి.లి లేదా బావిస్టిన్ 200 గ్రా. ను 200 లీటర్ నీళ్లలో కలిపి పిచికారి చేయాలని చెప్పడం నీళ్లలో కలిపిజరిగింది అదేవిధంగా కంది పంటలో కూడా కాయ తొలిచే పురుగు నివారణ కోసం క్లోరోపైరిపాస్ 20 ఈ సి 2.5 మి.లీ,లేదా స్పైనో సైడ్ 45 యస్.సి 0.3 మి.లీ లీటర్ నీటికి కలిపి వాడాలని అదే విధంగా అవసరాన్ని బట్టి, వాతావరణ సూచనలు, వ్యవసాయ అధికారుల సూచనలు మేరకు రైతులు ఎరువులు వేయడం కానీ అదేవిధంగా మందులు పిచికారి చేయడం గాని చేయాలని రైతుల సేంద్రియ పద్ధతులు కూడా వాడాలని తద్వారా తక్కువ పెట్టబడితో తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగుబడిన పొందవచ్చు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతు సోదరులు,రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.


వక్క తోటలో అంతర పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు వ్యవసాయాధికారులు

## మద్దతు ధర పొందాలంటే 'ఈ-పంట' తప్పనిసరి

**బత్తలపల్లి, అక్టోబర్ 29:**
తెగుళ్ల నివారణకు సకాలంలో మందులు పిచికారీ చేసుకొని, తమ పంటలను కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉందని, అదేవిధంగా, ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందడానికి ఈ-పంట నమోదు ప్రక్రియను నిర్లక్ష్యం చేయవద్దు, అని కదిరి వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త మాధవి లత, ధర్మవరం డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మనాయక్ పేర్కొన్నారు. బుధవారం గంటాపురంలో వేరుశనగ,కంది,మొక్కజొన్న పంటలను కదిరి వ్యవసాయ పరిశోధనా శాస్త్రవేత్త మాధవి లత, ధర్మవరం డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మా నాయకులు పరిశీలించారు. పంటలను పరిశీలించిన


కంది పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు


రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారులు

వారు రైతులకు కీలక సలహా అందించారు.

మొక్కజొన్నలో కత్తెర పురుగుకు ఇమామెక్టిన్ బెంజోయేట్, వేరుశనగలో ఆకుమచ్చకు భావిష్టిన్ లేదా హెక్సా కొనజల్, కందిలో మారుకా మచ్చల పురుగు నివారణకు మొదట వేప నూనె ం క్లోరోపైరిపాస్, ఉధృతి ఎక్కువగా ఉంటే ఇమామెట్టెన్ బెంజోయేట్ లేదా స్పైనో సాడ్ వాడాలని శాస్త్రవేత్తలు సూచించారు. ?పంట నమోదుకు రెండు రోజులు మాత్రమే గడువు మిగిలి ఉందని ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి, విస్తరణ అధికారి శ్రీనివాసులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది ఓబులమ్మ రైతు సేవ కేంద్రం సిబ్బంది ఓబులమ్మ, రామాంజనేయులు గ్రామ రైతులు పాల్గొన్నారు.



ఎన్ఎస్ఎస్ శిబిరంలో మొక్కలను నాటుతున్న విద్యార్థులు. ర్యాలి నిర్వహిస్తున్న విద్యార్థులు

## కొనసాగుతున్న ఎన్. ఎస్. ఎస్ ప్రత్యేక శిబిరం

**అమరాపురం, అక్టోబర్ 29:**
హిందూపురం శ్రీ బాలాజీ విద్యా విహార్ ఇంటర్, డిగ్రీ, బసవన్నపల్లి ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థుల ఎన్.ఎస్.ఎస్. ప్రత్యేక శిబిరం మూడవరోజు కొనసాగింది. కళాశాల ఆవరణలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మొక్కలు నాటారు. సచివాలయ సిబ్బంది ఇబ్రహీం మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు సేవలు, సమాజవృద్ధికి చేస్తున్న కృషిని ప్రశంసనీయమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.వీరభద్రప్ప మాట్లాడుతూ హరితహారం కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా భవిష్యత్తు తరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించే బాధ్యత మన అందరిపై ఉందని వారు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ మాట్లాడుతూ హరిత హారం పర్యావరణ పరిరక్షణ యువత పాత్ర కీలకం వీటిపై వివరించారు.

కళాశాల ఎన్.ఎస్. ఎస్. పి. ఓ భాస్కర్ మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ల కృషిని ప్రశంసించారు. సుప్రియ మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించుకునే బాధ్యత మన అందరిపై ఉందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో విజయవంతం కావడానికి సహకరించిన గ్రామస్తులకు కళాశాల యాజమాన్యంకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మురళి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వీరభద్రప్ప . సమావేశంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు

## ఖోఖో, యోగాలో పీవీఎస్ విద్యార్థుల ప్రతిభ

**డివిజన్ స్థాయి ఎస్‌జిఎఫ్ పోటలు..**


ఖోఖోలో ప్రతిభ చాటిన విద్యార్థులతో అధ్యాపకులు

**ముదిగుబ్బ, అక్టోబర్ 29:**
బత్తలపల్లి ఆర్‌డిటి ప్రాంగణంలో బుధవారం జరిగిన ఎస్‌జీఎఫ్ (స్కూల్గేమ్ ఫెడరేషన్) క్రీడా పోటీల్లో ముదిగుబ్బ మండలానికి చెందిన పీవీఎస్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభతో వెలుగొందారు. డివిజన్ స్థాయి యోగా సెలక్షన్ పోటీల్లో అండర్-14, అండర్-17 విభాగాలలో పీవీఎస్ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారు. వారి కృషి, సాధన, క్రమశిక్షణ పట్ల అధికారులు, ఉపాధ్యాయులు ప్రశంసలు కురిపించారు.

**విద్యార్థులను అభినందించిన పీవీ నాయుడు..**

"విద్యార్థులు రాష్ట్ర స్థాయికి మాత్రమే కాకుండా, దేశ స్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. పీవీఎస్ విద్యార్థులు సాధనతో ముందుకు సాగుతూ ప్రతిష్ఠను పెంచుతున్నారు" అని పివీఎస్ పాఠశాల చైర్మన్ పివి నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందం కూడా విద్యార్థులను అభినందిస్తూ వారి కృషి పట్ల గర్వం వ్యక్తం చేశారు.

## శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

**అమరాపురం అక్టోబర్ 28:**
మండల పరిధిలోని వీరాపురం గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి, అంజయ్య స్వామి దేవస్థానం వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ గురువారం జరుగనుంది. సాయంకాలం గంగపూజ, పుణ్యాహ, కలశ స్థాపన హోమం, హవన మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం ఉంటుంది. శుక్రవారం ఉదయం నేత్రో ని మీలాన, స్థిర బిందు ప్రతిష్టాపన అమ్మవారికి విశేష అలంకరణ మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం ఉంటుందని అర్చకులు జోగప్ప స్వామి,గ్రామస్తులు తెలిపారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ప్రతిష్టాపన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కుబడులు తీర్చుకోవాలని అర్చకులు జోగప్ప స్వామి కోరారు.



శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం. శ్రీ లక్ష్మీదేవి ఆలయం

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**వైసీపీ పాలనలో కోట్ల విలువచేసే భూములు కబ్జా**

**తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ధర్నా**

**ముదిగుబ్బ, అక్టోబర్ 29:**
వైయస్సార్సీపి ప్రభుత్వ పాలనలో ముదిగుబ్బ చుట్టూ హైవేల పక్కన ఆ పార్టీ నాయకులు ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించి, నిబంధనలకు విరుద్ధంగా పట్టాలు పొందారని ఆరోపిస్తూ సిపిఐ మండల నాయకులు బుధవారం ముదిగుబ్బ రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులతో కలసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్ఐ భాస్కర్ రెడ్డికి అందజేశారు. చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ... "2019%-%2024 మధ్య కాలంలో వైసీపీ నాయకులు ముదిగుబ్బ పట్టణం చుట్టుపక్కల కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములను కబ్జా చేశారని, అధికారులతో కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా పట్టాలు పొందారు" అని ఆరోపించారు. ఈ కారణంగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి గాని, స్మశాన వాటికల ఏర్పాటుకు గాని, ప్రభుత్వ అవసరాలకు భూమి లభించని దుస్థితి నెలకొంది అని ఆరోపించారు.


ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులు

దొరిగల్లు పొలం (కదిరి-అనంతపురం బైపాస్ రోడ్) సర్వే నంబర్లు 1359లో 4.70 ఎకరాలు, గుంజేపల్లి పొలంలో సర్వే నంబర్ 826 లో 2.40 ఎకరాలు, కస్తూరి బాయ్ స్కూల్ సమీపన సర్వే నంబర్ 1189/4 లో 1 ఎకర ప్రభుత్వ స్థలం కబ్జా చేసి అక్రమ లేఔట్ వేశారన్నారు. ఈ భూములను తక్షణమే స్వాధీనం చేసుకుని పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఐ నేతలు డిమాండ్ చేశారు. కస్తూరిబాయ్ కాలనీలో ప్రభుత్వం వేసిన వెంచర్లో వదిలిన ఫ్యూచర్ నీడ్స్ స్థలాలు కూడా ఆక్రమించుకొని కొన్నింటిని అమ్మి సొమ్ము చేసుకున్నారన్నారు. వైసీపీతో పాటు కూటమి నాయకులు కూడా కస్తూరిబాయ్ కాలనీలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. "ఫ్యూచర్ నీడ్స్ స్థలాలను కూడా ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకొని ఆ ప్రదేశంలో గుడి, బడి లాంటి నిర్మాణాలు చేపట్టాలి" అని డిమాండ్ చేశారు. అనంతరం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై సైతం తీవ్రంగా స్పందించారు. అధికారులు క్యాంపుల పేరుతో కార్యాలయంలో అందుబాటులో ఉండడం లేదన్నారు. ప్రజలు తమ పనుల కోసం వస్తే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలకు పరిష్కారం చూపాలని పేర్కొన్నారు.

## పోటీల్లో బీసీ గురుకుల విద్యార్థుల ప్రతిభ

**జిల్లా స్థాయికి ఎనిమిది మంది ఎంపిక**

**బత్తలపల్లి, అక్టోబర్ 29:**
బత్తలపల్లిలోని రేగాటిపల్లి, బత్తలపల్లి మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు క్రీడలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు.?స్థానిక ఆర్.డి.టి. స్టేడియం నందు బుధవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్-17,అండర్-14 క్రీడా పోటీలలో గురుకుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.?ఈ పోటీలలో సుమారు 50 మంది విద్యార్థులు అథ్లెటిక్స్, వివిధ క్రీడలలో ఎస్.జి.ఎఫ్.ఐ. సెలెక్షన్లలో గెలుపొంది, తదుపరి నియోజకవర్గ స్థాయిలో ఆడేందుకు అర్హత సాధించారు. ధర్మవరం నియోజకవర్గ స్థాయి పోటీల నుండి అండర్-17 యోగాలో పి.వి. కారణ రెడ్డి, బి. గణేష్.?అండర్-17 కబడ్డీలో ఏ. కార్తీక్, జి. గౌతమ్.?అండర్-14 యోగాలో డి. కజిత్, జి. గౌతమ్ యాదవ్.?అండర్-14 కబడ్డీలో కె. గౌతమ్, కె. అరవింద్ ఎనిమిది మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ?ఈ సందర్భంగా, ఎస్.జి.ఎఫ్.ఐ. సెలెక్షన్లలో, జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులందరినీ, వ్యాయామ ఉపాధ్యాయుడు మల్లికార్జునను ప్రధానోపాధ్యాయురాలు దేవరకొండ మాధవి,సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.


ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులు

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

### పీపీపీ విధానాన్ని నిరసిస్తూ వైకాపా కోటి సంతకాల సేకరణ

**పెద్దకడబూరు, అక్టోబర్ 29 :**
రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని వైసీపీ రైతు విభాగం తాలూకా అధ్యక్షులు కేపీ యల్లప్ప, వైసీపీ ఇంటలెక్చువల్ తాలూకా అధ్యక్షులు బ్రహ్మయ్య, వైసీపీ ప్రచార విభాగం తాలూకా అధ్యక్షులు ముక్కరన్న, వైసీపీ విద్యార్థి విభాగం తాలూకా అధ్యక్షులు దయ్యాల మహబూబ్, మత్స్య శాఖ స సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద వీరేష్, వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొగ్గుల అర్లప్ప హెచ్చరించారు. బుధవారం పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబలం, పెద్దకడబూరు, గంగులపాడు గ్రామాలలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండల సభ్యులు పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పీపీపీ విధానాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ తీసుకువచ్చి 7 కళాశాలలను పూర్తి చేశారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్ కు ఎక్కడ మంచి పేరు వస్తుందేమోనని భయంతో పీపీపీ పేరుతో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణకు శ్రీకారం చుట్టిందని మండిపడ్డారు. పీపీపీ విధానం ద్వారా పేదలకు వైద్య విద్యను, ఉచిత వైద్యాన్ని దూరం చేయడానికి కూటమి ప్రభుత్వం కుట్రలు చేసుందని ఆరోపించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నవీన్ రెడ్డి, బొగ్గుల ఇస్సాక్, ప్రసాద్, కొరవ సుందరం, చిన్నతుంబం సోమప్ప ధని, లింగన్న గౌడ్, తెలుగు చిన్న వీరేష్, బోయ కడబూరి చౌళ్ల లక్ష్మన్న, కందనాతి మహదేవ, వలిబాషా, నజీర్, చెన్నబసన్న గౌడ్, మల్లయ్య, ఇస్మాయిల్, ప్రభుదాస్, సునీల్, యోహాన్, ఉసేని, లింగన్న, గోసలి మహదేవ, గుండాల మహదేవ, నారాయణ, శాంతప్ప, విటీష్, గంగులపాడు రమేష్, సోమన్న, బాషా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసీపీ రైతు విభాగం తాలూకా అధ్యక్షులు కేపీ యల్లప్ప




పెద్దకడబూరు ఎస్సీ కాలనీలో కోటి సంతకాల సేకరణ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్న వైసీపీ నేతలు. కురువ వీధిలో పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని సంతకాలు ససేకరిస్తున్న దృశ్యం





పీపీపీ విధానాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ ప్రోగ్రాం నిర్వహిస్తున్న దృశ్యం. చిన్నతుంబంలో పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని సంతకాలు సేకరిస్తున్న వైసీపీ నేతలు. గంగులపాడులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు



కోసిగిలో డ్రంకన్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**కోసిగి, అక్టోబర్ 29 :**
వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని కోసిగి ఎస్సై హనుమంత రెడ్డి అన్నారు. బుధవారం నాడు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వుల మేరకు కోసిగిలో డ్రంకన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించు నిమిత్తం బ్రీత్ అనలైజర్ ద్వారా డ్రంకన్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందులో ఇబ్బంది పాల్గొన్నారు.



దుద్దిచిర్తన కల్లు రోడ్డు దుస్థితి

## మడుగుగా మారిన దుద్దిచిర్తన కల్లు రోడ్డు

**కోసిగి, అక్టోబర్ 29 :**
కోసిగి మండలం పరిధిలోని దుద్దిచిర్తనకల్లు రోడ్డు దుద్దిలో గుంతల మయంగా మారి మడుగులు ఏర్పడి వాహన దారులకు, గ్రామ ప్రజలు నడవడానికి ప్రాణ సంఘటంగా మారింది. దుద్ది బస్టాండ్ నుండి దుద్ది సచివాలయం వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసం అయి అధ్వాన్నంగా తయారైంది. దీంతో దుద్ది మీదుగా వెళ్లే అగసనూర్, సాతనూరు, చిర్తన కల్లు గ్రామ ప్రజలు వాహన దారులు నరకం చూస్తున్నారు. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గుంతలో పెద్ద ఎత్తున వర్షం నీరు నిలిచిపోయి వాహన దారులకు ఇబ్బంది కరంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలను పుడిపించి రహదారికి మరమ్మత్తులు చేయాలని దుద్ది గ్రామస్తులు కోరుతున్నారు.

## మొంథా తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కోసిగి సీఐ మంజునాథ్..

**పెద్దకడబూరు, అక్టోబర్ 29 :**
ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మొంథా తుఫాన్ హెచ్చరిక మేరకు పెద్దకడుబూరు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోసిగి సీఐ మంజునాథ్ బుధవారం హితవు పలికారు. తుఫాన్ కారణంగా వర్షాలు ఎక్కువ కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతేనే బయటికి రావాలని కోరారు. ప్రజలు వీలైనంతవరకు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు ఎటువంటి పరిస్థితుల్లోనూ దాటడానికి ప్రయత్నం చేయరాదన్నారు. నది పరివాహక మరియు చెరువు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు నది యొక్క ఉధృతిని పరిశీలిస్తూ తగు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. పాత భవనాలలో నివసిస్తున్న ప్రజలు తుఫాను తీవ్రత దృష్ట్యా సురక్షిత ప్రాంతాల్లో నివాసం ఉండాలని కోరారు. తుఫాన్ కారణంగా కరెంటు స్తంభాల యందు కరెంటు ప్రవహించే అవకాశం ఉందని, కాబట్టి ఎటువంటి పరిస్థితుల్లోనూ కరెంటు స్తంభాలను, కరెంటు వైర్లను తాకరాదన్నారు. తుఫాన్ ప్రభావం వుండి వర్షాలు కురిసే సమయాల్లో పెద్ద చెట్ల కింద వుంటే చెట్లు కూలి ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలిపారు. తుఫానుకు సంబంధించిన ఎటువంటి ఆపద కలిగిన యెడల 112 నంబరుకు ఫోన్ చేసి పోలీసులను గానీ, రెవెన్యూ సిబ్బందిని గానీ సహాయం కొరకు సంప్రదించాలని కోరారు.



కోసిగి సీఐ మంజునాథ్

## పత్తి, మిరప పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**పెద్దకడబూరు, అక్టోబర్ 29 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని రాగిమాన్ దొడ్డి గ్రామంలో పత్తి, మిరప పంటలను బుధవారం మండల వ్యవసాయ అధికారిణి సుచరిత ఆధ్వర్యంలో కర్నూలు డాట్ కేంద్రానికి చెందిన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుజాతమ్మ, శాస్త్రవేత్త డాక్టర్ సతీష్, ఏడీఏ బాలవర్ధి రాజు పరిశీలించారు. వివిధ పంటలలో అధిక వర్షాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. అనంతరం శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పత్తి పంట నీటి ముంపుకు గురైనప్పుడు ఆకులు ఎర్రబడటం, మొక్కలు వాడపోవడం, కాయలు కుళ్ళిపోవడం జరుగుతుందన్నారు. నీటి ముంపు పరిస్థితి ఉన్నప్పుడు మురుగు నీటిని తొలగించడంతోపాటు ఎండగా ఉన్న సమయంలో పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు ప్రతి లీటరు నీటికి లేదా నానో యూరియా 2 – 4 మి.లీ. ప్రతి లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో మార్చి మార్చి పిచికారి చేయాలన్నారు. మొక్కజొన్న పొలంలో ముంపు నీటిని బయటకు పంపించాలన్నారు. నివారణ చర్యగా 50 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్ ఎరువులను పైపట్టుగా పంటలో వేయాలన్నారు. వేరుశనగలో అధిక వర్షాల కారణంగా వేరు మరియు మొదలు కుళ్ళు వ్యాధులు సోకే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. నేల భాగంలో మొదలు కుళ్ళిపోవడం వల్ల మొక్క చనిపోవడం జరుగుతుందన్నారు. నివారణ చర్యగా కార్బండిజమ్ 2.5 గ్రాములు ప్రతి లీటరు నీటికి కలిపి మొక్క మొదలు మరియు వేరు వ్యవస్థ తడిచేలా పిచికారి చేయాలన్నారు. ఉల్లి పంటలో అధిక నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, లేకపోతే ఉల్లిగడ్డ కుళ్ళు వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. దీని నివారణకు కార్బండిజమ్ మరియు మాంకోజెబ్ 1 కిలో లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 500 గ్రాములు ఎకరానికి ఇసుకతో కలిపి భూమిలో చల్లుకోవాలన్నారు. మిరప పంటలో ముంపు నీటిని బయటకు పంపించాలన్నారు. నీరు ఉన్న పొలంలో 19-19-19 ప్రతి లీటరు నీటికి 10 గ్రాములు మరియు పొటాషియం నైట్రేట్ ను 10 గ్రాములు కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది శ్వేత, రాఘవేంద్ర, రైతులు పాల్గొన్నారు.



మిరప పంటను పరిశీలిస్తున్న డాట్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుజాతమ్మ



పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుపుతున్న శాస్త్రవేత్తలు



అకాల వర్షానికి కూలిపోయిన గుడిసెను పరిశీలిస్తున్న వీఆర్వో కృష్ణమూర్తి

## భారీ వర్షాలకు కూలిపోయిన గుడిసె

### పరిశీలించిన వీఆర్వో కృష్ణమూర్తి..

**పెద్దకడబూరు, అక్టోబర్ 29 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవాడి గ్రామానికి చెందిన కాశీం బీ, కటిక పెద్ద రాజా సాహెబ్ కు చెందిన గుడిసె అకాల వర్షానికి కూలిపోయింది. బుధవారం వీఆర్వో కృష్ణమూర్తి, టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న కూలిపోయిన గుడిసెను బాధిత కుటుంబ సభ్యులతో కలిసి అకాల వర్షానికి కూలిపోయిన గుడిసెను పరిశీలించారు. ఈ సందర్భంగా వీఆర్వో కృష్ణమూర్తి మాట్లాడుతూ గుడిసె కూలిపోవడంపై ప్రాథమిక నివేదికను సిద్ధం చేసి తహసీల్దార్ కు అందజేస్తామని హామీ ఇచ్చారు. బాదిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న వీఆర్వోను కోరారు.

# నాణ్యమైన విత్తనాలతో పంట దిగుబడి పెంపు

### ఒకటి కంటే ఎక్కువ పంటలు సాగు చేయండి..
### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి..

**ఆదోని, అక్టోబర్ 29:**
నాణ్యమైన విత్తనాలతో పంట దిగుబడి పెరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. బుధవారం గోనెగండ్ల మండలం కులుమాల గ్రామం లో జాతీయ ఆహార నూనె గింజల పథకం (2025-26) పథకం కింద జిల్లా కలెక్టర్ వేరు శనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఆహార నూనె గింజల పథకం (2025-26) పథకం కింద జిల్లాలో రబీ లో గోనెగండ్ల, ఎమ్మిగనూరు, వెల్దుర్తి, పత్తికొండ, మద్దికెర 5 మండలాల్లో 500 హెక్టార్లకు రూ.85.50 లక్షల విలువగల 750 క్వింటాల్ ల వేరుశనగ కాయలను ఉచితంగా ఇస్తున్నామన్నారు..రైతుకు ఒక హెక్టార్ చొప్పున అందుకు సరిపడా విత్తనాన్ని ఇస్తున్నామన్నారు. ప్రస్తుతం రైతులకు పంపిణీ చేసే వేరుశనగ టి. సి. జి. ఎస్. 1694 విత్తనం చాలా మంచి విత్తనం అన్నారు.. గోనెగండ్ల మండలం లో 100 హెక్టార్ల కు రూ.17.10 లక్షల విలువ గల 150 క్వింటాళ్ల వేరుశనగను ఉచితంగా ఇస్తున్నారన్నారు...విత్తనాలను నల్లారెడ్డి స్వామి రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ (ఎఫ్ పి వో) ద్వారా అందిస్తున్నామన్నారు.వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ పథకం కింద కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి టెక్నికల్ సపోర్టింగ్ ఏజెన్సీ గా వ్యవహరిస్తుందన్నారు.. రైతులకు విత్తనం వేసినప్పటి నుంచి పంట విక్రయించేంత వరకు కేవికే రైతులకు అన్ని రకాలుగా సలహాలు, సూచనలు అందిస్తుందని కలెక్టర్ తెలిపారు.
రైతులు ఒకటే పంట వేసి, దాని మీద ఆధార పడకుండా 2, 3 రకాల పంటలు వేయాలని, తద్వారా అదే విధంగా పాడి పశువులను కూడా పెంచుకునట్లయితే లాభం చేకూరుతుందన్నారు... పాడి పశువులను పెంచుకునేందుకు గాను పశు సంవర్ధక శాఖ వారితో రుణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. అదే విధంగా ఆయిల్ పామ్ ప్రోత్సహించడంలో భాగంగా 30 వేల రూపాయల విలువగల 150 మొక్కలను ఉచితంగా అందజేస్తున్నారని, వాటిని కూడా నాటుకొని ఆయిల్ పామ్ పంట సాగు చేసుకున్నట్లైతే మంచి దిగుబడి వస్తుందన్నారు.
నల్లారెడ్డి స్వామి రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ కు 8 కోట్ల టర్న్ ఓవర్‌తో నిర్వహించడం అభినందించాల్సిన విషయం అన్నారు.. రైతు ఉత్పత్తి దారుల సంఘాలు చాలా ముఖ్యమని, రైతులందరూ రైతు ఉత్పత్తి దారుల సంఘాల్లో మెంబర్లుగా ఉండి ప్రయోజనాలను పొందాలన్నారు.. కలెక్షన్ సెంటర్, కోల్డ్ స్టోరేజ్ యూనిట్, సోలార్ డెవలపింగ్ ప్రాసెసింగ్ యూనిట్ లకు భూమి కావాలని రైతు ఉత్పత్తి దారుల సంఘం కోరడం జరిగిందని, కైరవాడి గ్రామం నుండి కులుమాల వరకు రోడ్డు బాగు చేయించాలని గ్రామస్థులు తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని, సంబంధిత సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.
గోనెగండ్ల మండలం కులుమాల గ్రామంలో 2 వేల 450 ఎకరాల ఈ క్రాప్ బుకింగ్ చేయడం జరిగిందన్నారు.. ముఖ్యంగా ఈ ప్రాంతంలో పత్తి పంట ఎక్కువగా వేశారని, 1564 ఎకరాలలో వేశారన్నారు.. ఉల్లి 250 ఎకరాలలో, కందులు 200 ఎకరాలలో, వేరు శనగ, మిర్చి, క్లస్టర్ బీన్స్, టమోటో పంటను కూడా వేయడం జరిగిందన్నారు.. జిల్లాలో కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఉల్లి సమస్య ఎదుర్కోవడం జరిగిందని, ఉల్లి సమస్య ఎందుకు వచ్చిందని వివరాలను డీటెయిల్డ్ గా పరిశీలించడం జరిగిందన్నారు... గత సంవత్సరం ఉల్లికి డిమాండ్ బాగా వచ్చి ధర బాగా వచ్చిందని, అందువల్ల ఈ సారి కూడా ఉల్లి పంట ఎక్కువగా సాగు చేశారన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ సంబంధిత అధికారులు చెప్పినట్లుగా విత్తనాలు ఏ విధంగా వాడాలి, కలుపు మొక్కలు రాకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలి, వేర్లు ఎక్కువగా రావాలంటే ఏమి చేయాలి, తెగలు పట్టకుండా ఏమి చేయాలనే విషయాలను జాగ్రత్తగా శ్రద్ధగా విని వాటిని పాటించాలని కలెక్టర్ రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి ఆర్డీఓ అజయ్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ రాఘవేంద్ర , వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



విత్తనాలు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ సిరి.





విత్తన పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిరి. పాల్గొన్న రైతులు

## పంట చేతికందే దశలో తుఫాను గాలికి నేలమట్టం

**ఏలూరు, అక్టోబర్ 29:**
మొంథా తుఫాను ప్రభావంతో వీచిన బలమైన గాలులు, భారీ వర్షాలు ముదినేపల్లి మండలం పెదపాలపర్రు గ్రామంలో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటను నేలమట్టం చేశాయి. ముందుగా కోతకు వచ్చే రకాలను సాగు చేసిన రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. రైతులు చెబుతున్నట్లుగా, పంట కోత దశకు చేరి కొన్ని రోజుల్లో చేతికి అందబోతోంది. కానీ అకస్మాత్తుగా వీచిన గాలులు, వర్షాలతో పొలాలు నీటమునిగిపోయాయి. “మరికొన్ని రోజుల్లో కోత వేయబోతున్నాం. కానీ ఒక్కసారిగా గాలి, వర్షం వచ్చి మొత్తం పంట నీటిపాలైంది. మా కష్టం, ఖర్చు అంతా వృథా అయిపోయింది” అని గ్రామానికి చెందిన పంచాయితీ వార్డు సభ్యుడు శ్రీనివాస్, రైతు వెంకటేశ్వరరావు వాపోయారు. లోతట్టు న ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నీరు నిలిచిపోయి ధాన్యం కుళ్లిపోయే ప్రమాదం నెలకొంది. నీరు త్వరగా దిగకపోతే మిగిలిన పంట కూడా నష్టపోతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది. సాగు కోసం అప్పులు తీసుకున్న చిన్న, కౌలు రైతులు ఇప్పుడు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నారు. ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయి పర్యటనలు చేసి, నష్టాన్ని అంచనా వేసి, నష్టపరిహారం అందించాలని కోరారు.



## పాతపట్నంలో నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

**పాతపట్నం, అక్టోబర్ 29:** మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న విస్తృత వర్షాల కారణంగా పాతపట్నం మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రక్షిత మంచినీటి పథకంలోని బోర్లు, బావులు వరద నీటిలో మునిగిపోయాయి. ఫలితంగా గురువారం ఉదయం, మధ్యాహ్నం మంచినీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేయాల్సిన పరిస్థితి సంభవించిందని మేజర్ పంచాయతీ కార్య నిర్వహణ అధికారి తెలిపారు. దీనికి ప్రజలు సహకరించాలని అన్నారు.

## మాలేపాటి సుబ్బానాయుడుకు నివాళి

***మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ..***

**కావలి, అక్టోబర్ 29:** ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు మరణం తీవ్ర బాధాకరం అని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. నెల్లూరు జిల్లా దగదర్తిలోని మాలేపాటి స్వగృహానికి వెళ్ళి శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర యాదవ్ తో కలిసి బుధవారం సుబ్బానాయుడు కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. మాలేపాటి సుబ్బానాయుడు, మాలేపాటి భానుచందర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాయపాటి శైలజ మాట్లాడుతూ అమరావతి రాజధాని పరిరక్షణ పాదయాత్ర ఉద్యమానికి మాలేపాటి కుటుంబ సభ్యులిచ్చిన మద్దతు మరువలేనిదన్నారు. మా పాదయాత్ర కష్టకాలంలో ఉన్నప్పుడు ఆదుకుని అండగా నిలిచిన మాలేపాటి సుబ్బానాయుడు సేవలు ఎనలేనివన్నారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం క్రమశిక్షణతో పనిచేయడమే గాక కపటం లేని నాయకుడిగా మాలేపాటి సుబ్బానాయుడు గుర్తింపు పొందారన్నారు. ఆయన అన్న కుమారుడు, యువ నేత మాలేపాటి భానుచందర్ మరణించడం బాధాకరమన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని రాయపాటి శైలజ కోరారు.



## నాలుగు నెలల్లో ప్లాట్‌ల కేటాయింపు,రిజిస్ట్రేషన్

***మంత్రి నారాయణ..***

**అమరావతి, అక్టోబర్ 29:** రాజధాని రైతులకు ప్లాట్‌ల కేటాయింపు,రిజిస్ట్రేషన్లపై కొంతమంది సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ అన్నారు. రైతులను,ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ గందరగోళానికి గురిచేస్తున్నారని ఆరోపించారు. రాబోయే నాలుగు నెలల్లో రైతులకు కేటాయించాల్సిన ప్లాట్ లతో పాటు రిజిస్ట్రేషన్లను కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేసారు. .సచివాలయంలో మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు...అమరావతి విషయంలో పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నామని అన్నారు.అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ,2014-19 మధ్య కాలంలో,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్లాట్ ల కేటాయింపు,రిజిస్ట్రేషన్ల ప్రక్రియ గురించి లెక్కలతో సహా మీడియా ముందు వివరించారు. అమరావతి కోసం భూసమీకరణ కింద మొత్తం 30,635 మంది రైతుల నుంచి 34,911.23 ఎకరాలను సీఆర్డీఏ ద్వారా తీసుకోవాలని నిర్ణయించామన్నారు..వీటిలో ఇప్పటివరకూ 29,644 మంది రైతులకు సంబంధించిన 34,192.19 ఎకరాలకు ప్లాట్ ల కేటాయింపు పూర్తయిందన్నారు...గత టీడీపీ ప్రభుత్వంలోనే 26,197 మంది రైతులకు సంబంధించిన 31,003.38 ఎకరాలకు ప్లాట్ల కేటాయింపు పూర్తి కాగా...కూటమి ప్రభుత్వం వచ్చిన ఇప్పటివరకూ 2727 మంది రైతులకు సంబంధించిన 3188.81 ఎకరాలకు ప్లాట్ల కేటాయింపు పూర్తయిందన్నారు...ఇంకా 991 మంది రైతులకు సంబంధించిన 719.04 ఎకరాలకు ప్లాట్ల కేటాయింపు చేయాల్సి ఉందన్నారు..వీటిలో ఉండవల్లిలో లేఅవుట్ ఫైనల్ కాకపోవడం,లంక భూములు,కోర్టు కేసులు,పీఓటీ కేసులు,12 సెంట్ల లోపు ఉన్న భూములు ఉన్నాయన్నారు.

ఇక రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ కూడా వేగంగా జరుగుతుందని మంత్రి తెలిపారు. మొత్తం 29,233 మంది రైతులకు 69,421 ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా....ఇప్పటివరకూ 26,732 మంది రైతులకు 60,980 ప్లాట్ లు రిజిస్ట్రేషన్ పూర్తయిందని మంత్రి నారాయణ తెలిపారు..ఇంకా 2501 మంది రైతులకు 8441 ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందన్నారు...వీటిలో కోర్టు కేసులున్నవి 70 మంది రైతులకు చెందిన 312 ప్లాట్లు,ల్యాండ్ ఎక్విజిషన్ పెండింగ్ ప్రాంతంలో 254 మంది రైతులకు చెందిన 1170 ప్లాట్లు,వివాదాల్లో 450 మందికి చెందిన 1889 ప్లాట్లు,పీఓటీ కుసుల్లో 78 మంది రైతులకు చెందిన 208 మంది ప్లాట్లు,దేవదాయ శాఖ వివాదంలో 32 మంది రైతులకు చెందిన 69 ప్లాట్లు,లంక అసైన్డ్ భూములు 170 మంది రైతులకు చెందిన 337 ప్లాట్లు,ఎన్ ఆర్ ఐలు 210 మందికి చెందిన 444 ప్లాట్లు ఉన్నాయని, ఆయా పెండింగ్ ప్లాట్ల కు సంబంధించిన రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసేలా ముందుకెళ్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు.

ప్రస్తుతం రోజుకు 60 నుంచి 90 ప్లాట్ల వరకూ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయన్నారు. అలాగే రైతులకు చెల్లించే కౌలు నగదుపైనా మంత్రి స్పష్టత ఇచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 231.03 కోట్ల నగదు చెల్లించగా మరో 484 మంది రైతులకు 3.15 కోట్లు వివిధ సాంకేతిక కారణాలతో పెండింగ్ లో ఉన్నట్లు మంత్రి నారాయణ తెలిపారు

# తుఫాన్ ప్రభావంతో తీవ్ర పంట నష్టం

### లబోదిబోమంటున్న రైతులు అంచనా వేస్తున్న అధికారులు..

**పాతపట్నం(మేలియాపుట్టి), అక్టోబర్ 29:** మొంథా తుఫాన్ ప్రభావంతో మెలియాపుట్టి మండలం పెద్ద పద్మాపురం గ్రామపంచాయతీ పరిధిలోని పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వర్షాల దాటికి వరి చెళ్ళు నేలకొరిగి రైతులు ఆందోళనలో మునిగిపోయారు. ఈ పరిస్థితిని పరిశీలించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు సూచనలతో వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. పెద్ద పద్మాపురం రైతు సేవా కేంద్రం అధికారి ప్రేమ్



నీట మునిగిన సంటను తొలగిస్తున్న రైతులు



నీట మునిగిన సంట పొలాలు

కుమార్ ఆధ్వర్యంలో అధికారులు గ్రామ రైతులతో కలిసి పొలాలను సందర్శించారు. తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన పంటను పరిశీలించి, నష్టాన్ని తగ్గించే విధానాలపై రైతులకు వివరణాత్మక సూచనలు అందించారు. విస్తృతమైన వర్షాల కారణంగా పొలాల్లో నిల్వైన నీటిని తక్షణం బయటకు పంపించాల్సిందిగా రైతులను ఆదేశించారు. తగిన విధంగా పంట సంరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ – "రైతులు నిరాశ చెందకూడదు. జరిగిన నష్టాన్ని విభాగం స్థాయిలో అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తాం. ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుంది," అని తెలిపారు. రైతులు తమ సమస్యలను అధికారులకు వివరించగా, వారు వాటిని గమనించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# నీట మునిగిన పంటల పరిశీలన

### మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ..

**పాతపట్నం, అక్టోబర్ 29:** మొంథా' తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలు, ఈదురు గాలులకు శ్రీకాకుళం జిల్లా, కొత్తూరు మండలం, నీలకంఠాపురం గ్రామ పరిధిలో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మరియు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి నాయకులతో కలిసి నీట మునిగిన పొలాలను పరిశీలించారు. తుఫాను తాకిడికి నీలకంఠాపురం గ్రామంలో వరి, పత్తి పంటలు పూర్తిగా నేల వాలిపోయి, వర్షపు నీటిలో మునిగిపోయాయి. పొలాల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులను ఓదార్చారు. రైతులు తమ కళ్ల ముందే చేతికొచ్చిన పంట పోయిందని కన్నీటి పర్యంతమయ్యారు పంట పూర్తిగా దెబ్బతినడం వలన పెట్టుబడులు కూడా దక్కే పరిస్థితి లేదని రైతులు వాపోయారు. అధికారులు తక్షణమే నష్టాన్ని అంచనా వేసి, తుఫాను వల్ల నష్టపోయిన రైతన్నలకు ప్రభుత్వం నుంచి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని రెడ్డి శాంతి కోరారు.



కొత్తూరు మండలంలో తుఫాన్ కు నష్టపోయిన రైతుల పంటలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే శాంతి..

# గొట్టా బ్యారేజి 21 గేట్లు ఎత్తివేత

### వంశధార నదిలో 38 వేలు క్యూసెక్కుల వరద నీటి ప్రవాహం..

**హిరమండలం,, అక్టోబర్ 29:** అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు బుధవారం వంశధార నదీ లో వరద నీటి మట్టం పెరిగింది .ఒరిస్సా క్యాచ్ మెంట్ ఏరియాలో కురుస్తున్న వర్షాలకు హిరమండలం సమీపంలోని గొట్టా బ్యారేజి లోకి వరద నీరు చేరుతుండడం బ్యారేజి 13 గేట్లు 60 సెంటీమీటర్ల, 8 గేట్లు 80 సెంటీమీటర్లు ఎత్తి నదీ దిగువ భాగానికి అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. బ్యారేజి కి అనుసంధానం గా ఉన్న కుడి,ఎడమ ప్రధాన కాలువలకు సాగు నీటి సరఫరా నిలుపుదల చేయడం జరిగిందని డిఇ సరస్వతి తెలిపారు.క్యాచ్ మెంట్ ఏరియాలో 269.69 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా, నదీ లో 38,138 క్యూసెక్కుల వరదనీరు ప్రవహిస్తోందని ఆమె తెలిపారు.వరద నీరు పెరిగే అవకాశాలు తక్కువని సూచన ప్రాయం గా తెలిపారు



గొట్టా బ్యారేజి వద్ద నీటి ప్రవాహం

# "మై లిటిల్ వరల్డ్ ఆఫ్ క్వశ్చన్స్"ఆంగ్ల పుస్తకావిష్కరణ

**పాతపట్నం, అక్టోబర్ 29:** పాతపట్నం పబ్లిక్ లైబ్రరీలో "మై లిటిల్ వరల్డ్ ఆఫ్ క్వశ్చన్స్" ఆంగ్ల పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఏ. రవిబాబు, జిల్లా విద్యా అధికారి, శ్రీకాకుళం ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని విడుదల చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రొంపి వలస ఆంగ్ల ఉపాధ్యాయుడు, పుస్తక రచయిత బంటుపల్లి వెంకట రమణ రాసిన ఈ పుస్తకం విద్యార్థుల్లో వివిధ రకాల ప్రశ్నలు ఎలా వెయ్యాలి , వివిధ సందర్భాలలో ఎటువంటి ప్రశ్నలు వేయాలి అనేదానిపై తయారు చేసి, ఆంగ్లభాషపై ఆసక్తి పెంచి, ప్రశ్నోత్తరాల రూపంలో ఆలోచనా శక్తిని అభివృద్ధి చేసే విధంగా రూపొందించబడింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రొంపివలస జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయుడు ఎన్. కుమారస్వామి మాట్లాడుతూ ఈ పుస్తకం విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై చైతన్యం కలిగించడమే కాకుండా, ఉపాధ్యాయుల బోధనకు కూడా తోడ్పడుతుందన్నారు. బి.వి రమణ విద్యా సేవ భావన ప్రశంసనీయమైందని అన్నారు. జిల్లా విద్యా అధికారి ఏ. రవిబాబు,మాట్లాడుతూ జిల్లాలో రమణ లాంటి సృజనాత్మక ఉపాధ్యాయులు ఉండటం గర్వకారణం అన్నారు. ఈ పుస్తకం ద్వారా విద్యార్థులు ఆంగ్లభాషను ఆనందంగా నేర్చుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఎం.ఇ.ఓలు కిల్లారి రాంబాబు, మడ్డు వెంకట రమణ, గోవింద్, తిరుమల రావు మాట్లాడుతూ రచయిత తన అనుభవాన్ని విద్యార్థుల స్థాయికి అనుగుణంగా అందించారన్నారు. ఇది ప్రతి పాఠశాల గ్రంథాలయంలో ఉండదగిన పుస్తకం. అన్నారు.ఈ సందర్భంగా జుట్టు



"మై లిటిల్ వరల్డ్ ఆఫ్ క్వశ్చన్స్"ఆంగ్ల పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

జగన్న మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్, సింహాచలం మాట్లాడుతూ విద్యా సేవలో భాగంగా ఈ పుస్తక ముద్రణకు దాతృత్వం ఇవ్వడం గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వెలుగులు నింపాలని అన్నారు. పుస్తక సమీక్ష ను ఎల్.ఎన్. కొల్లి చేసి, రచయితను అభినందించారు. ఈ సందర్భంగా పుస్తక ముద్రణకు దాతృత్వం అందించిన జుట్టు సింహాచలంకి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, ఎం.ఇ.ఓలు, గ్రంథాలయ అధికారిణి, విద్యాభిమానులు పాల్గొన్నారు.

# పంట నష్టం అంచనా వేసి నివేదికలు ఇవ్వాలి

### మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకర్ రావు..

**పాతపట్నం, అక్టోబర్ 29:** మొంథా తుఫాను సందర్భంగా జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక అందించాలని చంగు డి విఆర్ ఓ, వ్యవసాయ శాఖ అసిస్టెంట్‌ను మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకర్ రావు ఆదేశించారు. మండలంలో చంగుడి, సరాలి గ్రామాల్లో తాసిల్దార్, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోతో కలిసి ఆయన పంట నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పంట నష్టాన్ని అంచనా వేసి సమగ్ర



రైతులతో మాట్లాడుతున్న మండల అధికారులు



చంగుడి, సరాలి గ్రామాల్లో పంట నష్టం వరిశీలిస్తున్న మండల అధికారులు

నివేదిక రెండు మూడు రోజుల్లో అందించాలని సంబంధిత అధికారులను కోరారు. వరి పంట ఎక్కడైనా మునిగి ఉంటే వారు తక్షణమే పాటించవలసిన విషయాల్ని రైతులందరికీ వ్యవసాయ శాఖ సిబ్బంది తెలియపరచాలని కోరారు. మండలంలో తుఫానుకు సంబంధించి రెండు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని తాసిల్దార్ చెప్పారు. ఈ పర్యటనలో మండల ప్రత్యేక అధికారితో పాటు తాసిల్దార్ ప్రసాదరావు, ఎంపీడీవో రమణమూర్తి, డిప్యూటి ఎంపీడీవో రవీంద్ర సర్పంచులు కాంతారావు, షణ్ముఖరావు, టిడిపి నాయకులు ఆనంద్, విఆరి శామ్యూల్, అగ్రికల్చర్ అసిస్టెంట్ సూర్య, వెటర్నరీ అసిస్టెంట్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే ఎంజీఆర్

### నీట మునిగి నష్ట పోయిన పంట బాధ్యత ప్రభుత్వానిదే.. నీట మునిగిన కాజ్‌వే వే పరిశీలన..

**పాతపట్నం, అక్టోబర్ 29:** పాతపట్నం మండలంలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతామైన మహేంద్రతనయ నదీ పరివాహక ప్రాంతం కాపు గోపాలపురం,హరిజన



రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోవిందరావు



వరద ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే గోవిందరావు

గోపాలపురం నీట మునిగిన 'కాజు వే" , నష్టపోయిన పంట పొలాలను అధికారులతో కలిసి పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు పరిశీలించారు. నష్టపోయిన పంట పొలాలకు ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందని సంబంధిత రైతులకు ఎమ్మెల్యే భరోసా కల్పించారు. అలాగే తుఫాను గాలులతో కూడిన వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు అదేవిధంగా అధికారులు అందుబాటులో ఉంటూ పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్,ఎంపీడీవో,వ్యవసాయాధికారి తదితరులు పాల్గొన్నారు

### వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ

# వైసీపీ కోటి సంతకాల సేకరణ

**దువ్వూరు, అక్టోబర్ 29:** కూటమి ప్రభుత్వం తీసుకన్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయంపై ప్రజాగ్రహం వ్యక్తమవుతోంది. మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో 'కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైకాపా మండల నాయకులు తుమ్మల చిన్న, సర్పంచ్ రాజుపాలెం మహబూబ్ షరీఫ్ మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రజలకు అందుబాటులోకి వచ్చిన వైద్య విద్యను ప్రస్తుత ప్రభుత్వం కక్షతో ప్రైవేటీకిచడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశార్ను ప్రవేట్ కాలేజీలకు వ్యతిరేకంగా రాష్ట్ర వైకాపా అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుతో మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర వైకాపా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆదేశాల మేరకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలో ప్రైవేటీకరణ మానుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిపాడు పంచాయతీ వైఎస్ఆర్సిపి కార్యదర్శి పోలక వీరారెడ్డి , వైకాపా నాయకులు నంద్యాల శివ ప్రతాపరెడ్డి, ఎర్రగుంట్ల నాగమోహన్ రెడ్డి, వై మస్తాన్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నాంరు.



కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న వైసీపీ నాయకులు, ప్రజలు

# గ్రామాల్లో అధికారుల విస్తృత పర్యటన

**ముద్దనూరు, అక్టోబర్ 29:** మొంతా తుఫాన్‌తో ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ ఎప్పటికప్పటి సమాచారాన్ని సేకరించి సహాయక కార్యక్రమాలు చేపట్టాలని ప్రజా ప్రతినిధులు, సంబంధిత రాష్ట్ర, జిల్లా, అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో మండల అధికారులు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో విస్తృత పర్యటన చేశారు. ఇందులో భాగంగా నల్ల పల్లె గ్రామంలో మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ వేణి సంబంధిత ఆర్డబ్ల్యూఎస్



గ్రామాల్లో పర్యటిస్తున్న అధికారులు



గ్రామాల్లో పర్యటిస్తున్న అధికారులు

అధికారులు ఓవర్ హెడ్ ట్యాంక్ ని క్లీన్ చేయించారు. అలాగే అదే గ్రామంలో వర్షం వల్ల పడిపోయిన సుధాకర్ రెడ్డి, సుధాకర్ ఇల్లను వీఆర్వో లక్ష్మణ్ పరిశీలించారు. అలాగే రాఘవాపురంలో సుబ్బారెడ్డి తుఫాను వల్ల పడిపోయిన ఇంటిని పరిశీలించి ఇంటి యజమానులకు జరిగిన నష్టాన్ని సంబంధిత ఉన్నతాధికారులకు, పంపనున్నట్లు తెలిపారు.

# పెద్దల వారసత్వ పరంపరను కొనసాగించాలి

**పునర్నిర్మాణంతో వేణుగోపాలస్వామి ఆలయానికి పూర్వవైభవం.. వైభవంగా వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన మహోత్సవం.. శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి ..**

**ఆత్మకూరు, అక్టోబర్ 29:**
మన జాతి వైభవానికి ఆలయాలు మూలాధారాలని, పురాతన ఆలయాల ప్రాచీన చరిత్రను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పరమహంస, పరివ్రాజకాచార్యులు శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి అనుగ్రహభాషణం చేశారు. బుధవారం ఉదయం నెల్లూరు మూలాపేటలోని శ్రీ రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి ఆలయ శంకుస్థాపన మహోత్సవం శ్రీ చిన్నజీయరు స్వామి వారి స్వహస్తములతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. తొలుత హోమశాలలో ప్రత్యేక పూజల అనంతరం వేణుగోపాలస్వామి, ఉప ఆలయాల పునర్నిర్మాణానికి శంకుస్థాపన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తుల గోవిందనామస్మరణలతో, వేద మంత్రోచ్ఛరణలు, అచెంచలమైన భక్తివిశ్వాసాలతో ఆలయ శంకుస్థాపన మహోత్సవం నేత్రపర్వంగా జరిగింది. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, దేవాదాయశాఖ ప్రిన్సిపల్‌సెక్రటరీ హరిజవహర్‌లాల్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, దేవాదాయశాఖ ఉన్నతాధికారులు, ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులు, ప్రముఖులు, భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా విచ్చేసిన భక్తజనులకు చిన్నజీయరు స్వామి అనుగ్రహభాషణం చేశారు. చిత్తశుద్ధి, మంచి సంకల్పం ఉంటే భగవంతుడు మన వెంట ఉంటాడు అనేందుకు ఈరోజు జరిగిన ఈ గొప్ప కార్యక్రమమే మంచి ఉదాహరణగా చిన్నజీయరు స్వామి ఉదహరించారు. ఒక పక్క భయంకరమైన తుపాను వల్ల ఈ కార్యక్రమంపై అనేక సందేహాలు వచ్చాయని, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సంకల్పం, భగవంతుడి కార్యక్రమం మంచిగా జరగాలనే అందరి తపన, చిత్తశుద్ధితోనే తుపాన్ గండం తొలగి దిగ్విజయంగా కార్యక్రమాన్ని భగవంతుడు చేయించాడని చెప్పారు. చిత్తశుద్ధి, మంచి సంకల్పానికి అంత శక్తి ఉంటుందని భక్తులకు ఉపదేశించారు.
భారతదేశం మొత్తం మీద తెలుగువారికి ఉన్న చరిత్ర మరెవ్వరికీ లేదని చిన్నజీయరు స్వామి అన్నారు. ఆహారంలోనూ.. విహారంలోనూ.. వ్యవహారంలోనూ తెలుగువాడి చరిత్ర గొప్పదన్నారు. తమిళనాడులోని శ్రీరంగం, మధురై పురాతన ఆలయాల్లో ఇప్పటికీ మన తెలుగులిపి కనిపిస్తుందన్నారు. మన చరిత్రను మనం సంరక్షించుకోవాలన్నారు. తెలుగువారి చరిత్రకు ఆలయాలే మూలాధామన్నారు. ఆలయాల సుందరీకరణ తప్పు కాదని, అయితే ఆలయాల ప్రాచీనత దెబ్బతినకూడదన్నారు. ఆలయాల చరిత్ర కనుమరుగు కాకుండా ఆలయాల పునర్నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. పురాతన శిలాశాసనాలు, శిలాఫలకాలు, వస్తుసామగ్రిని అలాగే ఉంచి మన చరిత్రకు సాక్ష్యాలుగా రేపటి తరాలకు అందించాలన్నారు. పూర్వీకులు మనకు అందించిన వేల సంవత్సరాల చరిత్ర పరంపరను కొనసాగిస్తూ ఆలయాలకు వైభవం తీసుకురావాలని సూచించారు. ఎంతో గొప్ప ప్రాశస్త్యం గల శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి గత పూర్వవైభవం తీసుకొచ్చేందుకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, దేవాదాయశాఖ అధికారులు ఎంతో కృషి చేస్తున్నారని, భక్తులు కూడా ఈ మహత్కార్యంలో భాగస్వాములు కావాలని చిన్న జీయర్ స్వామి పిలుపునిచ్చారు. ఐదు కుటుంబాల నుంచి వంశపారంపర్యంగా వస్తున్న ట్రస్టుబోర్డు సభ్యులు ఆలయ పవిత్రతను కాపాడాలనే సంకల్పంతో పెద్దల వారసత్వాన్ని కొనసాగించాలనే ఆలోచన చేయడం సంతోషకరమన్నారు. నెల్లూరు శాసనసభ్యులు దివంగత ఆనం వివేకానందరెడ్డి పెద్ద కుమారుడు ఆనం చెంచు సుబ్బారెడ్డి కూడా ట్రస్టుబోర్డులో సభ్యుడిగా చేరడంతో ట్రస్టుబోర్డుకు పరిపూర్ణత చేకూరిందన్నారు. ట్రస్టుబోర్డు సభ్యులు, అర్చకులు ఆలయ అభివృద్ధిలో కీలక భూమిక పోషించాలన్నారు.


అనుగ్రహభాషణం చేస్తున్న శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి


వేణుగోపాల స్వామి ఆలయం శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్న శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి, మంత్రి ఆనం

***18నెలల్లోనే ఆలయ నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి..***

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 27వేల ఆలయాల బాధ్యతను సీఎం చంద్రబాబు నాయుడు తనపై నమ్మకంతో అప్పగించారని, ఆ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ఆలయాల అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు చెప్పారు. ఎంతో చరిత్ర, ప్రాశస్త్యం గల శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో గతంలో వందలాది కల్యాణాలు జరిగేవని, భక్తులతో ఆలయం కళకళలాడేదని మంత్రి గుర్తుచేశారు. అయితే కాలక్రమంగా ఆలయ శక్తి తగ్గడంతో చిన్నజీయరు స్వామి వారి సూచనల మేరకు ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. రాష్ట్రప్రభుత్వం 17 కోట్ల నిధులను మంజూరుచేసినట్లు చెప్పారు. ఆలయ పవిత్రత దెబ్బతినకుండా ఖర్చుకు వెనకాడకుండా ఆలయ గర్భాలయం, అంతరాలయం, రాజగోపురం, అన్వేటి మండపం నిర్మాణాలను రాతి కట్టడాలతోనే నిర్మిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా ఆలయాల పునర్నిర్మాణాలను రాతికట్టడాలతోనే నిర్మిస్తామని, ఇందుకు వేణుగోపాలస్వామి ఆలయం నుంచే శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి చెప్పారు. వేణుగోపాలస్వామి ఆలయం నుంచే దళితుల ప్రవేశం జరిగిందన్న మంత్రి, ఆనాటి జ్ఞాపకాలను, ఆలయంలో ఉన్న పురాతన శిలాఫలకాలను సముచిత గౌరవంతో తిరిగి ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఐదుగురు సభ్యులతో ట్రస్టుబోర్డు ఉండాల్సి ఉండగా, ఒక స్థానంగా ఖాళీగా ఉండడంతో ఆనం వివేకానందరెడ్డి గారి పెద్దకుమారుడు ఆనం చెంచుసుబ్బారెడ్డి ట్రస్ట్ సభ్యుడుగా నేడు ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించినట్లు మంత్రి చెప్పారు. ఆలయ నిర్మాణానికి రెండేళ్లు కాలం ఉన్నప్పటికీ 18నెలల్లోనే అద్భుతంగా నిర్మాణాలను పూర్తి చేసి ఇవ్వాలని కాంట్రాక్టర్‌ను కోరినట్లు చెప్పారు. ఆలయ నిర్మాణం పూర్తయిన వెంటనే మహాకుంభాభిషేకం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను కూడా చిన్నజీయరు స్వామి వారి స్వహస్తములతో నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. సర్వాంగ సుందరంగా ప్రాచీన వైభవానికి తగినట్లుగా శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాన్ని పునర్నిర్మించేందుకు దేవాదాయ శాఖ కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. తొలుత వేణుగోపాలస్వామి ఆలయ విశిష్టతపై రూపొందించిన పుస్తకాన్ని చిన్న జీయర్ స్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులు, పాల్గొన్నారు.

## మండలంలోని వాగుల పరిశీలన

**తహసిల్దార్ సోమ్లానాయక్, ఎస్సై రాజేష్.**

**సంగం, అక్టోబర్ 29:**
తుఫాన్ వలన వచ్చిన వరద నీటి ప్రవాహాలను బుధవారం తహసీల్దార్ సోమ్లా నాయక్. సంగం ఎస్సై రాజేష్. పరిశీలించారు. గత నాలుగు రోజుల నుండి ఎ కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బి రా పేరు బొగేరు ఉప్పొంగి ప్రవాహం ఉప్పొంగడం జరిగింది. ఈ వచ్చిన వరద నీటి వలన మండలంలోని పలు పంచాయతీలలో రాకపోకలు అంతరాయం కలిగింది. బోగేరు. వరద నీరు ఎక్కువ కావడంతో పెరమనకు ప్రేమ కలిగింది. ప్రజలు ఎవరు పద ప్రవాహాన్ని దాటేందుకు ప్రయత్నించకుండా స్థానిక పోలీసులు రెవిన్యూ అధికారు లు కలిసి ప్రతిరోజు కాపలా కాయటం జరుగుతుంది. అదేవిధంగా ఉంగల్లు ఊరు చెరువు మునిగి కలుజువాక వద్ద నేటి ప్రవాహం ఎక్కువ కావడంతో గ్రామాలకు ప్రజ లు వెళ్లేందుకు అంతరాయం కలిగింది . అక్కడ అధికారులను ముందు జాగ్రత్త చర్యగా ఏర్పాటు చేసిన పోలీస్ రెవెన్యూ అధికారులను తాసిల్దార్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలోని పొలో పంచాయతీలోని మనకు ప్రాంతాలుగా గుర్తించిన రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు కలిసి స్థానిక ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది . వారికి అవసరమైనటువంటి మౌలిక వసతులన్నీ ఏర్పాటు చేయడంలో అధికారులు ముమ్మరంగా చర్యలు చేపట్టడం కూడా జరిగింది. పురావసా కేంద్రాలకు సంబంధించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగనివ్వకుండా అధికార యంత్రాంగం చేపట్టిన చర్యలకు స్థానికులు ఊపిరి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు సంఘం మండలం అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.


వరద ప్రవాహాలను పరిశీలిస్తున్న తహసిల్దార్ సోమ్లానాయక్, ఎస్సై రాజేష్

## డైరీ వ్యర్థాలతో కలుషితమైన చెరువులు

**మృతి చెందిన చేపలు.. ఆందోళనలో పసుపత్తూరు పంచాయతీ వాసులు.. చెరువులను పరిశీలించిన ఎమ్మెల్యే అమర్..**

**గంగవరం, అక్టోబర్ 29:**
గంగవరం మండలంలోని ఒక ప్రైవేటు డైరీ కారణంగా పలు చెరువులు కలుషితంగా మారాయి. ఆ డైరీ నుంచి వెలు, పాములు మృతి చెందాయి. దీంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి తక్షణమే స్పందించి బుధవారం గంగవరం మండలం పసుపత్తూరు పంచాయతీలోని చెరువులను మండల నాయకులు, అధికారులతో కలసి పరిశీలించారు. ఇక్కడ ఇండస్ట్రియల్ ప్రాంతంలోని ఫామ్ గెట్ డైరీ వ్యర్థాల కారణంగా వనపకుంట, తూము గుంట, కమ్మ వాళ్ళ కుంట చెరువులలో నీరు కలుషితమై చేపలు మృతి చెందినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. దీంతో అధికారుల అలసత్వంపై తీవ్ర అగ్రహానికి గురైన ఆయన వారిని అప్రమత్తం చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువులలో కలుషితమైన నీటిని ప్రజలు వినియోగించకుండా చూడాలన్నారు. అదేవిధంగా పశువులు ఇతర జంతువులు నీటిని తాగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ా చెరువులలో నీరు కలుషితం కావడానికి కారణమైన బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని పొల్యూషన్ కంట్రోల్, ఫిషరీస్ రెవిన్యూ మరియు ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. మరోవైపు ఇప్పటిదాకా జరిగిన నష్టాన్ని అంచనా వేసి బాధ్యుల నుంచి రాబట్టాలని అధికారులకు తెలిపారు.
భవిష్యత్తులో తిరిగి ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరో వైపు చెరువు కట్టలు, సప్లై ఛానల్ కు సంబంధించి వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. సమస్యను అధికారులు త్వరగా పరిష్కరిస్తారని అంతవరకు పంచాయతీ వాసులు కలుషితమైన నీటిని వాడకుండా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, తహసిల్దార్ రేఖా రెడ్డి, ఇరిగేషన్ డిఈ చొక్లా నాయక్, ఏఈ లక్ష్మీనారాయణ, సర్వేయర్ రవి, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిషరీష్ పయనిలతో పాటు గంగవరం మండల నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, ప్రసాద్ నాయుడు, భాస్కర్ రెడ్డి,గిరిధర్ గోపాల్, సోము, శేఖర్,రెడ్డప్ప, శీన, హేమగిరి తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి


చెరువులో కలుస్తున్న వ్యర్థాలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

## వీర్లగుడిపాడు వీఆర్వోపై చర్యలు తీసుకోండి

**సంగం, అక్టోబర్ 29:**
మండలంలోని వీర్లగుడిపాడు వీఆర్వోపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి అనే రైతు కోరారు. ఈ మేరకు సంగం తాసిల్దార్‌కు అనేకసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. పట్టా పాస్ బుక్కుల ఇప్పిస్తానంటూ ఫిబ్రవరి నెల రెండో తేదీ నుండి రెవెన్యూ అధికారి తిప్పుకుంటున్నారని తన వద్ద 17వేల రూపాయలు తీసుకున్నారన్నారు. అయినా పనులు చేయకుండా విసిగిస్తున్నాడని రామిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు. అధికారి తీరుతో ఆత్మహత్య తప్పదని విలేకరుల ముందు వాపోయాడు. తహసీల్దార్ తనతో రాతపూర్వకంగా ఫిర్యాదు తీసుకున్నారని,అయినా చర్యతు తీసుకోలేదన్నారు.

## సిద్ధార్థ్ జైన్‌కి ఘన సన్మానం

**డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేల్, అక్టోబర్ 29:**
కేంద్ర హోంశాఖ సహకార శాఖ మంత్రిత్వ శాఖలోని సహకార విభాగంలో అమిత్ షా జాయింట్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న ఐఏఎస్ సిద్ధార్థ్ జైన్ ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కార్యాలయం (డీసీసీబీ) ఛాంబర్ లో బుధవారం మర్యాదపూర్వకంగా కలసిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సహకార శాఖ మంత్రిత్వ శాఖలోని సహకార విభాగంలో అమిత్ షా జాయింట్ సెక్రటరీ ఐఏఎస్ సిద్ధార్థ్ జైన్ కి పుష్పగుచ్చం ఇచ్చి పూల బోకె, పట్టు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఏర్పాటుచేసిన తేనేటి విందు కార్యక్రమంలోసిద్ధార్థ జైన్ పాల్గొన్నారు.



## తుఫాన్ బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**వైఎస్ఆర్సిపి మండలనాయకుడు దున్నుతల రాజగోపాల్ రెడ్డి..**

**అట్లూరు అక్టోబర్ 29:**
అట్లూరు మండలంలోని కొండూరు గ్రామం బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, ఎస్టి కాలనీ, పాత కొండూరు ఎస్సీ కాలనీల కుచెందిన తుఫాను బాధితులను ఆదుకునేందుకు సుమారు 500 మంది బాధితులకు నిత్యావసరాల కిట్లను తరలించారు. బుధవారం కొండూరు గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ మండల నాయకుడు కువైట్ ఎన్నారై దున్నుతుల రాజగోపాల్ రెడ్డి, బ్రదర్ బాలకృష్ణారెడ్డిలు తన నివాసం వద్ద నిత్యావసర కిట్లను తీసుకెళ్తున్న ప్రత్యేక వాహనాన్ని దున్నుతల రాజగోపాల్ రెడ్డి , కువైట్ ఎన్నారై వైఎస్ఆర్సిపి యువ నాయకుడుపల్లెం నర్సారెడ్డి,కలిసి జెండా ఊపి ప్రారంభించారు. రాజగోపాల్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తుఫాను బాధితులకు ఎండుమిర్చి, గోధుమపిండి, చింతపండు, ధనియాల ప్యాకెట్, కంది బేడలు, కారంపొడి, టమోటాలు, పచ్చిమిరపకాయలు, ఎర్రగడ్డలు తదితర నిత్యావసర సరుకులను ఎస్సీ, ఎస్టీ , బీసీ కాలనీ లలోని నిరుపేదలకు పంపిణీ చేశారు. తుఫాను ప్రభావంతో నిరుపేద కూలీలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో బాధితులు సంతోషం వ్యక్తపరిచారు. అనంతరం దున్నుతల రాజగోపాల్ రెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పల్లెం వెంకట నర్సారెడ్డి, దున్నుతుల వంశీ కృష్ణారెడ్డి, బండి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నిత్యావసరాలు తరలిస్తున్న వైఎస్ఆర్సిపి మండల నాయకుడు దున్నుతల రాజగోపాల్ రెడ్డి


నిత్యావసరాలు అందిస్తున్న వైఎస్ఆర్సిపి మండల నాయకుడు దున్నుతల రాజగోపాల్ రెడ్డి

## మర్రిమాను కుంట చెరువు గండికి తక్షణ మరమ్మతులు

**ఎస్సై రామకృష్ణ.. మాజీ మండల అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి**

అట్లూరు అక్టోబర్ 29:
అట్లూరు మండలం కొండూరు గ్రామపంచాయతీ మర్రిమానుకుంట నందు భారీ వర్షాల వల్ల మర్రిమానుకుంట చెరువుకు భారీ గండి పడటంతో చెరువు దగ్గరకు వచ్చి సహాయక చర్యలను పరిశీలించి తగు జాగ్రత్తలు చెప్పిన అట్లూరు ఎస్సై రామకృష్ణ. కొండూరు విఆర్ఓ దొరబాబు,అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ మాజీ పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథరెడ్డి.ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోవిల్ల అమర్నాథ్ రెడ్డి లు మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల ప్రజలుఅప్రమత్తం గా ఉండాల ని కోరారు. అనంతరం ఎర్ర చెరువు అలుగును, నల్లకుంట చెరువు అలుగులను పరిశీలించారు సహాయక చర్యలను పరిశీలించిన వారిలో ఆయకట్టు వైస్ ప్రెసిడెంట్ బత్తల వెంకటసుబ్బయ్య, వేముల దిమ్మెల. వెంకటసుబ్బయ్య, వీఆర్ఏ శీను, బాణాల సంటయ్య, బాణాల సుబ్బరాయుడు,గ్రామస్తులు పాల్గొన్నారు.


చెరువును పరిశీలిస్తున్న అధికారులు


గండి మరమ్మతులను పర్యవేక్షిస్తున్న అధికారులు

## గ్రంథాలయాల బలోపేతానికి చర్యలు

**రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ మునస్వామి..**

**రామకుప్పం,అక్టోబర్ 29:**
రాష్ట్రంలోని గ్రంథాలయాల అభివృద్ధికి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి పేర్కొన్నారు. బుధవారం టిడిపి పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని గ్రంథాలయాలు అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో ప్రతి మండలంలోని గ్రంథాలయ లు ఉండాలని ఆదేశించారన్నారు. ముఖ్యంగా కుప్పం నియోజకవర్గంలో డిజిటల్ గ్రంథాలయాలుగా ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకుంటామన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కుప్పం మండలంలో శిథిలావస్థితికీ చేరుకున్న గ్రంథాలయాన్ని నూతన భవనం నిర్మించేందుకు ప్రతిపాదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేత నారాయణ చారి, టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షుడు వెంకటరమణ, ఆనంద రెడ్డి, కార్యదర్శి నరసింహులు, నేతలు సీతాపతి ,రామ్మూర్తి, చలపతి, చిన్నకృష్ణ, కృష్ణ నాయక్, గంట్లప్ప గౌడు, గుర్రప్ప, విశ్వనాథ్, వెంకట్రామ గౌడు, వెంకటాచలం, ముని రెడ్డి, జ్ఞాన శేఖర్ రెడ్డి, బాలు మంజునాథ్ రెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న గ్రంథాలయ డైరెక్టర్

# నెగ్గిన అవిశ్వాస తీర్మానం

పదవులు కోల్పోయిన ఎంపీపీ, వైస్ ఎంపీపీ..

**రొళ్ల, అక్టోబర్ 29 :**
మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో బుధవారం నిర్వహించిన ఎంపిపి కవిత, వైఎస్ ఎంపీపీలు నాగరాజు, రత్నమ్మల పై అవిశ్వాసం నెగ్గింది.మండలంలో 11 మంది ఎంపిటిసిలు ఉండగా ఎంపీపీ, ఇద్దరు వైఎస్ ఎంపీపీల పై 8మంది ఎంపిటిసిలు జిల్లా కలెక్టర్, జడ్పి సీఈఓ, పెనుకొండ ఆర్డీవోకు అవిశ్వాసం పెట్టాలని కోరుతూ ఈనెల 8న వినతిపత్రాన్ని సమర్పించారు. దీంతో ప్రొసీడింగ్ ఆఫీసర్ పెనుకొండ ఆర్డీవో ఆనంద్ కుమార్ సమక్షంలో బుధవారం అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. 8 మంది ఎంపిటిసిలు హాజరై ఎంపీపీ, ఇద్దరు వైఎస్ ఎంపిపిల పై అవిశ్వాసం తీర్మానానికి చేతులెత్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అవిశ్వాసం తీర్మానం ప్రవేశ పెట్టాలని ఈ నెల 8న వినతి పత్రం అందించారని తెలిపారు. 11 మంది ఎంపిటిసిలు ఉండగా 1:3 ప్రకారం 8 మంది ఎంపిటిసిలు హాజరై చేతులెత్తి మద్దతు తెలిపారన్నారు. దింతో అవిశ్వాసం నెగ్గినట్లు ధ్రువీకరించారు. తదుపరి నివేదికను జడ్పి సీఈఓ కు పంపించడం జరుగుతుంది తెలిపారు. కొత్త పాలక వర్గం ఎన్నుకోనేందు ఎన్నికలు ఎప్పుడు అనేది ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తెలియజేస్తామని ఆర్డీవో తెలిపారు. అయితే అవిశ్వాస తీర్మానానికి ఎంపీపీ, ఇద్దరు వైఎస్ ఎంపీపీలు గైర్హాజరు కావడం గమనార్హం. ఈకార్యక్రమంలో తహసీల్దార్ షేక్షావలి ఎంపీడీఓ నాగేశ్వరావు శాస్త్రి, ఎంపీటీసీ లు జగదీష్ బాబు, లింగరాజు, నాగరాజు, శివన్న, సౌమ్య, సుమ, విశాలాక్షి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి సంఘటన జరగకుండా ఎస్ ఐ కె. వీరాంజనేయులు ఆధ్వర్యంలో బందోబస్త్ నిర్వహించారు. ఎ ఎస్ ఐ లు హీదాయాతుల్లా, బషీర్, హెడ్ కాన్స్టేబుల్ రామలింగయ్య, కాన్స్టేబుల్ శివకుమార్, జగదీష్, ఉమాశంకర్, తదితరులు ఉన్నారు.



అవిశ్వానికి చేతులెత్తి మద్దతు తెలుపుతున్న ఎంపీటీసీలు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, అమరాపురం మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి , నియోజకవర్గంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ టెంపుల్ చైర్మన్ నాగరాజు

# 100 కుటుంబాలు టిడిపిలో చేరిక

మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో చేరిక
హేమావతిలో వైసిపి కాంగ్రెస్ నుంచి భారీగా వలసలు..

**అమరాపురం, అక్టోబర్ 29:**
మండల పరిధిలోని హేమావతి పంచాయితీలో 100 కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, నరసింహమూర్తి, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు తదితరులు పూలమాలలతో స్వాగతం పలికారు. హేమావతి పంచాయితీ నుంచి వైసిపి, కాంగ్రెస్, పార్టీకి చెందిన నాయకులు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి ఆధ్వర్యంలో దేవస్థానం మాజీ చైర్మన్ నాగరాజు, రవీంద్రతోపాటు 100 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. వారికి పసుపు కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,యువ నాయకులు నారా లోకేష్, ఆధ్వర్యంలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. పరిశ్రమలు రాష్ట్రానికి పరుగులు పెడుతున్నాయన్నారు. ఫలితంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని అన్నారు. రైతులకు హంద్రీనీవా కాలువ ద్వారా సాగునీరు ఇస్తున్నారని, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని త్వరలో అమరాపురం మండలానికి హంద్రీనీవా జలాలు వస్తున్నాయని గ్రహించి తాము కూడా కూటమి ప్రభుత్వానికి మద్దతుగా ఉండాలని గ్రహించి ఇన్ని సంవత్సరాలు వైసిపి కాంగ్రెస్ పార్టీలో ఉన్న తమకు న్యాయం జరగలేదని, మమ్ములను నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేయలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తెలుగుదేశం పార్టీలో చేరి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు సాగే విధంగా కృషి చేస్తామన్నారు. టిడిపిలో చేరిన వారు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కలిసిమెలిసి పనిచేసే పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి సూచించారు. అనంతరం శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సిద్దేశ్వర స్వామికి శ్రీ దొడ్డేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి ఆలయంలో శాలువాలు, పూలమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మడకశిర ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, అను స్టూడియో డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, క్లస్టర్ ఇన్చార్జిలు కృష్ణమూర్తి, ఎంపిటిసి ఓంకార్ స్వామి, క్లస్టర్ ఇంచార్జ్ నవీన్, చెన్నప్ప, డైరెక్టర్ దాదు, హేమావతి మాజీ సర్పంచ్ కుమారస్వామి,నిద్ర గట్ట సర్పంచ్ లోకేష్,టెంపుల్ చైర్మన్ కరేగౌడ్, ప్రకాష్ శివకుమార్ శ్రీనివాస్ మంజునాథ్, తిప్పజ్జ, , తిమ్మే గౌడ, రామచంద్రప్ప, రామచంద్ర, నాయకులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తీర్థం పుచ్చుకున్న నాయకులు, కార్యకర్తలు



శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రదక్షిణ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. దొడ్డేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామికి సన్మానం చేస్తున్న దేశం పార్టీ నాయకులు. తిప్పేస్వామి,తోమండల కన్వీనర్ దేవగానిపల్లి కృష్ణమూర్తి

# పిఏబిఆర్ కుడి కాలువ కింద చివరి చెరువు వరకు నీరందాలి

ఎమ్మెల్యే పరిటాల సునీత,
పరిటాల శ్రీరామ్..

**అనంతపురం, అక్టోబర్ 29 :**
పిఏబిఆర్ కుడి కాలువ కింద ఈసారి చివరి చెరువుకు కూడా నీరు అందించాలని అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. అనంతపురంలోని తమ క్యాంప్ కార్యాలయంలో పీఏబిఆర్ జలాశయం ఎస్ఈ, ఈఈ, ఏఈ తదితరులతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సారి జలాశయంలోకి నీరు ఎంత మేర రావచ్చు.. ఎన్ని చెరువులకు నీరు అందించవచ్చన్నది ఆరా తీశారు. కుడికాలువ పరిధిలో రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలు ఉన్న నేపథ్యంలో దానిపై సుదీర్ఘంగా చర్చించారు. తాడిమర్రి మండలంలోని చివరి చెరువు వరకు ఈసారి నీరందాలన్నారు. ప్రతి సారి నీరు వస్తుందన్న ఆశతో రైతులు పంటలు సాగు చేసి నష్టపోతున్నారన్నారు. లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలకు నీరు అందక నష్టపోవడం సరికాదన్నారు. రైతులకు ఈసారి కచ్చితంగా నీరు అందిస్తామని చెప్పామని.. ఎట్టి పరిస్థితుల్లో నీరు అందించి తీరాలన్నారు. సుమారు 115కిలోమీటర్ల మేర కాలువ ఉన్న నేపథ్యంలో నీరు సరిపోకపోతే.. ఈ కాలువకు సమీపంలో హంద్రీ-నీవా కాలువ ఉంటుందన్నారు. అక్కడి నుంచి లింక్ కాలువ ఏర్పాటు చేస్తే కింది ప్రాంతాలకు నీరు అందించవచ్చన్నారు. ఆ దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ సూచించారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

# ఉచిత న్యాయ సహాయం పొందండి

ఉపకారాగారం తనిఖీ..
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, రాజశేఖర్..

**హిందూపురం, అక్టోబర్ 29 :**
దారిద్య్ర రేఖకు దిగువ ఉన్న రిమాండ్ ఖైదీలకు అందించే ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రాజశేఖర్ సూచించారు. బుధవారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకారాకారంలో ఎంతమంది ఖైదీలు ఉన్నారు, ఏ ఏ కేసుల్లో నిందితులుగా ఉన్నారు, న్యాయవాదులు ఉన్నారా, లేదా, బెయిల్ మంజూరయిందా అన్న విషయాలను నేరుగా రిమాండ్ ఖైదీలతో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారా, ఖైదీల పట్ల ఉపకారగాల సిబ్బంది ప్రవర్తన తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. కొంతమందికి బెయిల్ మంజూరైనా జామీను దారులు లేకపోవడంతో విడుదల కాలేకపోతున్నారని ఉపకారాగార అధికారి హనుమన్న న్యాయమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ, క్షణికావేశంలో తప్పులు చేసి జైలుకు రావడం వల్ల కుటుంబ గౌరవ మర్యాదలు దెబ్బతింటాయన్నారు. దీనికి తోడు ఆర్థికంగా కూడా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని తెలిపారు. న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని రిమాండ్ ఖైదీలు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి త్వరితగతిన న్యాయవాదులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం న్యాయమూర్తి ఆహార పదార్థాల తయారీ కోసం సరఫరా అయిన నిత్యవసరాలను పరిశీలించారు. అలాగే వంటగది, ఉచిత న్యాయ సహాయ గది, ఫిర్యాదుల పెట్టె, శుద్ధ జల ప్లాంట్ తదితర వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పార్వతి, లో క్ అదాలత్ సిబ్బంది హేమావతి, రాజు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజశేఖర్



హిందూపురంలోని ఉపకారాగారాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఖైదీలకు అందిస్తున్న నీరు, సరుకులను పరిశీలిస్తున్న జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రాజశేఖర్

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

మలేరియా సుబ్ యూనిట్ అధికారి షమీఉల్లా..

**రొళ్ల, అక్టోబర్ 29 :**
మండలం లోని ఎం. రాయపురం గ్రామం లో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు సీజనల్ వ్యాధులపై మలేరియా సుబ్ యూనిట్ అధికారి షమీఉల్లా అవాహన కార్యక్రమం నిర్వహించారు. ఎం.రాయాపురం గ్రామంలో జ్వరం కేసులు నమోదు కావడం తో మాలతియన్ మందును పిచికారి చేయించి నివారణ చర్యలు చేపట్టారు. వైద్య సిబ్బదిని బృందాలుగా విభజించి జ్వరం కేసులు దోమల లార్వా కొరకు ఇంటింటి సర్వే చేయించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించడం దోమతెరలు వాడుట గురించి, వారానికి ఒకసారి ఇంటిలోని నిలువ నీటి పాత్రాలను శుభ్రం చేసి కొత్తగానీరు పట్టడం వలన దోమల లార్వాలను అరికట్టి తద్వారా దోమల పెరుగుదలను నియంత్రించుట గురించి తెలియజేసారు.పంచాయతి సెక్రటరీ శ్రీనాథ్ ఆధ్వర్యం లో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీఉల్లా, పంచాయతి సక్రటరీ శ్రీనాథ్, ఆరోగ్య కార్యకర్తలు పవన్, వెంకటరామిరెడ్డి, సీ హెచ్ ఓ ఈశ్వరి,ఆశలు పాల్గొన్నారు.



నిలువా ఉన్న నీటిని పాంబోస్తున్న అధికారులు



మురికి కాలువలో లార్వా వృద్ధి చెందకుండా మందు పిచికారి చేస్తున్న దృశ్యం

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ సీపీ ప్రజా ఉద్యమం

వైకాపా సమన్వయకర్త ఈరలకప్ప..
రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హల్కూర్ కాంతరాజ్..

**అమరాపురం, అక్టోబర్ 29:**
మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం బుధవారం అమరాపురం మండలం తమ్మడేపల్లి గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ ఎస్ ఎల్. ఈరలక్కప్ప ,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మండల కన్వీనర్ త్రిలోకనాథ్, పంచాయతీ కన్వీనర్ సదానంద గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేసి పేదలకు విద్య వైద్యం దూరం చేయాలని చూస్తున్నారన్నారు. ప్రైవేటీకరణ వలన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.కేవలం చంద్రబాబు నాయుడు బినామీలకు ఈ మెడికల్ కాలేజీలను అప్పచెప్పి వారి ద్వారా వైద్య విద్యను వ్యాపారంగా మలుచుకోవాలని ఒక దురదృష్టితో ముందుకు వెళ్తున్నారని మండిపడ్డారు. రాజధాని అంటూ లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. కానీ కోట్లాది మంది పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించే ఆధునిక దేవాలయాల కోసం ఈ ప్రభుత్వం 5వేల కోట్లు ఖర్చు చేయలేదా అన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హల్కూర్ హల్కూర్ కాంత రాజుమండల అధ్యక్షులు త్రిలో క్ నాథ్ , పంచాయతీ కన్వీనర్ సదానందం గౌడ్, మాజీ డైరెక్టర్ ఈరక్యతరాయప్ప, తాలూకా బీసీ సెల్ అధ్యక్షులు శివకుమార్, పంచాయతీ కమిటీ సభ్యులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నారాయణప్ప, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు పేలుబండ ప్రసాద్, ఊదుగురు, నాగరాజు,నిద్రగట్ట మంజునాథ్, నాగోనపల్లి యువ నాయకులు చంద్రశేఖర్, రాఘవేంద్ర, యువ నాయకులు మల్లికార్జున, యువరాజు,హనుమంతరాయవిరక్యాతప్ప, రమేష్, పుట్టప్ప, ఈరలింగప్ప, వెంకటస్వామి, నాగభూషణ్ వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తమ్మడేపల్లిలో పర్యటిస్తున్న సమన్వయకర్త ఈరలక్కప్ప, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హల్కూర్ కాంతరాజు, సర్పంచ్ సదానంద గౌడ్



కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హల్కూర్ కాంతారాజు ఇంటింటా సంతకాల సేకరణలో వైయస్సార్ సిపి నాయకులు. తమ్మడే పల్లిలో కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న వైయస్సార్ సిపి నాయకులు

# ఆదోనిని జిల్లా చేయాల్సిందే

**ఆదోని, అక్టోబర్ 29:**

మంత్రి వర్గ ఉప సంఘం పర్యటించకుండానే ఆదోని జిల్లా ఏర్పాటు ప్రతిపాతన పక్కన పెట్టటం బాధాకరం అని నూర్అహ్మద్ ప్రకటించారు. ఈ అన్యాయాన్ని ఆదోని ప్రాంత ప్రజలు జీర్ణించుకో లేకపోతున్నారని నూర్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదోని ప్రాంత ప్రజల ఆకాంక్ష అయిన ఆదోని జిల్లా ఏర్పాటు కోసం ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు కరుణించాలని విజ్ఞప్తి చేశారు. బీహార్ కంటే వెనుకబడిన ప్రాంతమైన ఆదోని ప్రాంతాన్ని ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయటం కోసం మంత్రి వర్గ ఉపసంఘం ఆదోనిలో పర్యటించాలని ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక కన్వీనర్ నూర్ అహ్మద్ ఆద్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారికి



సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదహారు లక్షల మంది ఆదోని ప్రాంత ప్రజల హక్కు అయిన ఆదోని జిల్లా ఏర్పాటు కోసం కేంద్ర మంత్రి రామ్మోహన నాయుడు ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ , ప్రత్యక్షంగా కలిసి నూర్ అహ్మద్ వినతి పత్రాలు సమర్పించారు. ఆదోని జిల్లా ఏర్పాటు చేయకపోతే రాజకీయంగా అధికార పక్షాలు దెబ్బతింటాయని హెచ్చరిసున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సమితి మండల కన్వీనర్ నరేంద్ర యాదవ్, షకీల్, డిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఉదయ్, బాలు మహానాడు విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరి, షకీల్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నూర్ అహ్మద్

# గాజులదిన్నె ప్రాజెక్ట్ పరిశీలన

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి..

**ఆదోని, అక్టోబర్ 29:**

గోనేగండ్ల మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్ట్‌ను జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పరిశీలించారు.. బుధవారం ఉదయం గోనేగండ్ల మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ ముందుగా ప్రాజెక్ట్ వద్ద సాగు నీటి సరఫరా పరిస్థితులు, జలాశయం నీటి నిల్వ స్థాయి, సాగు కాల్వల నిర్వహణ పనులు, మరమ్మత్తులు తదితర అంశాల గురించి ఇరిగేషన్ ఎస్ఈ ని అడిగి తెలుసుకున్నారు.. 4.5 టి ఎం సి సామర్థ్యం ఉన్న వాటిని 5.5 టి ఎం సి సామర్థ్యం పెంచినందుకు గాను బండ్ ఎత్తు, విస్తీర్ణం పెంచుకుంటూ వెళ్ళారని అందుకు సంబంధించిన పనులు, ఇంకా కొన్ని మరమ్మతుల పనులు నిధులు విడుదల కాక ఆగిపోయాయని ఇరిగేషన్ ఎస్ఈ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా సంబంధిత సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి ఆర్డీఓ అజయ్,



గాజులదిన్నె ప్రాజెక్టును పరిశీలిస్తున్న కలెక్టర్ సిరి

ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్ర రెడ్డి, హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండురంగయ్య, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిరి. ప్రాజెక్టులో నీటి నిల్వలను పరిశీలిస్తున్న కలెక్టర్

## క్షేత్రస్థాయిలో పర్యటించిన కలెక్టర్ చదలవాడ నాగరాణి

**మొగల్తూరు, అక్టోబర్ 29:**

మొంథా తుఫాన్ తీరం దాటిన నేపథ్యంలో పశ్చిమగోదావరి జిల్లా యంత్రాంగం వేగంగా సహాయక చర్యలకు ఉపక్రమించింది. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల్లో నమ్మకం, ధైర్యం నింపారు. బాధితులతో భోజనం పంచుకుని నాణ్యతను తనిఖీ చేయటమే కాకుండా, వారి సమస్యలను దగ్గరగా తెలుసుకుంటూ ఒక మాతృసహజానుభూతితో వ్యవహరించారు. "మీకు పెట్టే భోజనమే నేను తింటా%% మీరు తినే పదార్థాలనే నేనూ భుజిస్తా. ప్రభుత్వం మీతోనే ఉంది" అని కలెక్టర్ చెప్పిన మాటలు పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందిన ప్రజలకు పూర్తి స్థాయి భరోసా కల్పించాయి. మొత్తం మీద కలెక్టర్ చదలవాడ నాగరాణి పర్యటన బాధితులకు ఆలంబనగా నిలిచింది. పరిపాలనలో సేవాతత్పరతకు నిదర్శనంగా నిలిచాయి.

తొలుత నరసాపురం మండలంలోని డిజిటల్ భవన్ పునరావాస కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ నాగరాణి, ఆశ్రయం పొందిన వారిని ఆప్యాయంగా పలకరించి, ఏర్పాట్లను పరిశీలించారు. భోజన నాణ్యత, త్రాగునీటి సౌకర్యాలు, వైద్య సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులతో కలసి భోజనం చేస్తూ వారికి ధైర్యం చెప్పారు. "ప్రజలు – ప్రభుత్వం అనే తేడా లేదు. ప్రతి ఒక్కరి భద్రతే మాకు ముఖ్యం. ఏ సమస్యైనా వెంటనే తెలియజేయండి, పరిష్కారం తప్పక ఉంటుంది" అంటూ ప్రజలకు భరోసా ఇచ్చారు. తదుపరి వేములదీవి మత్స్యకార బాలుర బీసీ వెల్ఫేర్ స్కూల్, మొగల్తూరు కేపీ పాలెం తుఫాన్ రక్షిత భవనం పునరావాస కేంద్రాలను కూడా ఆమె పరిశీలించారు.

వైద్య సిబ్బందిని అడిగి పాముకాట్లు లేదా వైరల్ కేసులు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. "ఇంటి వద్దకు వెళ్లిన తర్వాత కాచిన నీరు తాగండి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి" అని సూచించారు.

## అనాథ పిల్లల చేతుల మీదుగా

# జై భీమ్ ఎమ్మార్పీఎస్ మూడో పాట విడుదల

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 29:**

జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గం అధ్యక్షులు శవాల బుజ్జి బాబు మాదిగ ఆధ్వర్యంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం మూడవ పాట అనాదఘ పిల్లల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లెల గ్రూప్ అధినేత మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి కుసుమం ఆనంద్ రచించి పాడిన పాట చాలా అద్భుతంగా ఉందన్నారు. ఇలాంటి కుసుమలను మనం ఎల్లవేళలా ప్రోత్సహించాలన్నారు. జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాట్లాడుతూ జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం



జై భీమ్ ఎమ్మార్పీఎస్ మూడో పాట విడుదల చేస్తున్న చిన్నారులు, నాయకులు




మాట్లాడుతున్న ఎంఆర్పిఎస్ నాయకులు

మూడో పాట అనాథ పిల్లల చేతుల మీదుగా విడుదల చేయడం చాలా సంతోషమన్నారు. రాబోయే రోజుల్లో మూలనబడిన సప్పోగు ఆనంద్ పాటలను ఢిల్లీ ఎర్రకోట గద్దకు వినిపించడానికి కృషి చేస్తామన్నారు. ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం అంటే ఓ మహా సముద్రం, ఉప్పెన అన్నారు. ఈ కార్యక్రమంలో గాయకుడు రచన, గాయకుడు సప్పోగు ఆనంద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దావీదు, బిసి సంఘ నాయకులు కమల్ గణేష్, పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు భారతి, జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నుండి గ్రామ నాయకులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఆర్పిఎస్ నాయకులు. సన్మానిస్తున్న దృశ్యం

# పార్థ నామ జపం మానుకో ..

## అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టు.. ఆదోని జిల్లాకు వ్యతిరేకం కాదు .. మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి..

**ఆదోని, అక్టోబర్ 29:**

ఆదోని ఎమ్మెల్యే వాల్మీకి పార్థసారథి పదేపదే తన మీదే దృష్టి పెట్టి విమర్శలు చేస్తూ నామ జపం చేయడం మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి హితువు పలికారు. బుధవారం రోజు సాయి ప్రసాద్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఆదోని జిల్లా ఏర్పాటు అంశం పైన సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ సభలో ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి సమావేశానికి రాలేదని తన గురించి విమర్శలు చేస్తూ మాట్లాడడం చూస్తుంటే నా నామముకు జపం లేకుండా ఏ సమావేశం కూడా ముగించే పరిస్థితి పార్థసారథికి అలవాటుగా మారిందని సాయి ప్రసాద్ రెడ్డి ఎద్దేవ చేశారు. తన పైన విమర్శలు చేస్తూ తన పేరును స్మరించడం మానుకొని ఆదోనిలో జరగవలసిన అభివృద్ధి, సంక్షేమ పనులను పూర్తి చేసి ప్రజా మన్నలను పార్థసారథి పొందాలని ఆయన సలహా ఇచ్చారు. ఒకవైపు మాధవరం రోడ్డు, మరోవైపు ఆస్పరి రోడ్డు గుంతల మయంగా మారిపోయి ప్రజలకు ఇబ్బందులు కలగజేయడమే కాకుండా మార్కెట్కు తెస్తున్న పత్తి వాహనాలు బోల్తా పడి రైతులు, ప్రజల ఇబ్బందులు పడుతున్న ఎమ్మెల్యే పార్థసారథి రోడ్డు బాగు చేయించడానికి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని అన్నారు. అలాగే తాను ఎమ్మెల్యేగా ఉండగా ఆదోనికి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ తీసుకొని రావడమే కాకుండా వైఎంకెహై స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి మంచి స్కూల్ భవనాన్ని కేటాయించానని, ఆ స్కూల్ భవనం యజమానులకు ప్రభుత్వం నుంచి బాడుగ రావడంలేదని కాబట్టి ఎమ్మెల్యే పార్థసారథి బాడుగ ఇప్పించే ఏర్పాటు చేయాలని సాయి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. డిగ్రీ కాలేజీ నిర్మాణానికి 5 ఎకరాల స్థలాన్ని కూడా తనయాయంలోనే కేటాయించామని కాబట్టి ఇప్పుడు ఆ భవన నిర్మాణాన్ని ప్రారంభించి పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రస్తుత ఎమ్మెల్యే పై ఉందని ఆయన గుర్తు చేశారు. పట్టణంలో ఎక్కడపడితే అక్కడ వర్షము నీళ్ళు నిలబడి ఇబ్బందులు కలిగిస్తున్న పట్టించుకోవటం లేదని ఒకప్పుడు విమర్శలు చేశారని, ఇప్పుడు ఎమ్మెల్యే వర్షపు నీళ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవటం లేదని విమర్శించారు. 15 రోజులకు ఒకసారి ఎమ్మెల్యే పార్థసారథి ఆధోనికి అతిథిలా వచ్చి ముఖం చూపించే వెళుతున్నాడని




మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి

విమర్శించారు. ఎన్ని పనులు ఆదోనిలో ఎమ్మెల్యే చేయవలసి ఉందని కాబట్టి తనపై విమర్శలు చేయడం మానుకొని అభివృద్ధి సంక్షేమం పాటుపడాలని సాయి ప్రసాద్ రెడ్డి కోరారు. అలాగే ప్రభుత్వం మెడికల్ కాలేజీలో నిర్వహణ చేపట్టే విధంగా ఎమ్మెల్యే పార్థసారథి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఆదోని జిల్లా పై అలాగే మండలాల ఏర్పాటు పై సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కూటమిలో ఉన్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, మరో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, రాయచోటి రామయ్య కూడా రాలేదని పేర్కొన్నారు. ఆ మాజీ ఎమ్మెల్యేలంతా వదిలి తన పైన విమర్శలు చేయడం ఎంత మాత్రం తగదని పేర్కొన్నారు. కాబట్టి ఇప్పటికైనా ఆదోని పట్టణ అభివృద్ధి పైన దృష్టి పెట్టాలని లేదంటే తాము ఎలా పనులు చేయించాలో తెలుసుననే సాయి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. తాను ఆదోనిలో పుట్టానని, ఇక్కడే పెరిగానని కాబట్టి ఆదోని అభివృద్ధి పైన తాను కూడా దృష్టిపెట్టే సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

ఆదోని జిల్లా కేంద్రం కావడానికి తాను ఎంత మాత్రం వ్యతిరేకం కాదని, ఆదోని జిల్లా అయితే స్థానికులైన తమకే ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కాబట్టి ఎమ్మెల్యే పార్థసారథి ముందు తనపై విమర్శలు మానుకొని ఆదోని జిల్లా కేంద్రంగా, అలాగే మరో మండలాల విభజన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సాయి ప్రసాద్ రెడ్డి హితువు పలికారు. అభివృద్ధి పనులు సంక్షేమ అందించి ప్రజల మన్ననలు పొందే చర్యలను వదిలివేసి కేవలం ఆదాయం తెచ్చిపెట్టే రెవెన్యూ, సబ్ రిజిస్టర్, రియల్ ఎస్టేట్ వాటిపైన దృష్టి పెట్టడం తగదని అన్నారు. కాబట్టి అభివృద్ధి పైన దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే పార్థసారథిని సాయి ప్రసాద్ రెడ్డి కోరారు.

# శ్రీశైలంలో వర్ష బీభత్సం





## విరిగిపడ్డ కొండచెరియలు.. మూడు షాపులు ధ్వంసం.. శ్రీశైలం- దోర్నాల మధ్య రాకపోకలు బంద్..

**శ్రీశైలం, అక్టోబర్ 29:**

మొంథా తుఫాన్ శ్రీశైలంలో బీభత్సం సృష్టించింది. శ్రీశైలంలోని రోడ్లన్నీ జలమయమైపోయాయి. బీసీ కాలనీ , శ్రీగిరికాలనీ, పాతాళ గంగ మెట్ల మార్గం అంతా వరదతో ఉప్పొంగిపోయింది. కొత్తపేట శ్రీగిరి కాలనీలో ఇళ నుంచి నీళ్లు వాగులా ప్రవహించాయి. రోడ్లన్నీ జలమయమయి వాగులను తలపించాయి. వర్షం కారణంగా ఇండ్లలో నుంచి స్థానికులు బయటకు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. వర్షం కురవడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. ఇండ్లల్లోకి నీళ్లు చేరటంతో స్థానికులు రాత్రంతా జాగారం చేశారు. పాతాళగంగ రూప్ వే దగ్గర వర్షానికి కొండచెరియలు విరిగిపడటంతో మూడు షాపులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఆ సమయంలో స్థానికులు, దుకాణదారులు ఎవరు లేకపోవటంతో పెను ప్రమాదం తప్పింది. నల్లమల అడవిలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాగులు వంకలు పొంగి పొర్లడంతో శ్రీశైలం నుండి దోర్నాల వెళ్లే రహదారి మూసివేశారు. శిఖరం వద్ద వాహనాలు నిలిచిపోవడంతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవస్థాన ం కార్యనిర్వహణ అధికారి అల్పాహారం భోజనం స్వయంగా పంపిణీ చేశారు.



విరిగిపడిన కొండ చరియలు









విరిగిపడిన కొండ చరియలు







## మెగా 158లో నేను భాగం కావడం లేదు


మెగాస్టార్ చిరంజీవి బాబీ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. వాల్తేర్ వీరయ్య లాంటి సూపర్ హిట్ తర్వాత ఈ జోడి మళ్లీ కలిసి పనిచేయబోతుంది. మెగా 158 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే సెట్స్ మీదకి వెళ్లనుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా మాళవిక మోహనన్ నటించబోతున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఈ వార్తలపై నటి స్పందిస్తూ.. అవన్నీ రూమర్స్ అంటూ తెలిపింది. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. నేను 'మెగా 158' చిత్రంలో నటిస్తున్నానని ఆన్‌లైన్‌లో అనేక వార్తలు వస్తున్నాయి. అయితే నా కెరీర్‌లో ఏదో ఒక రోజు ఐకానిక్ చిరంజీవి సార్‌తో స్క్రీన్ పంచుకోవాలని నేను ఎంతగానో కోరుకుంటున్నాను. కానీ ప్రస్తుతం నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం లేదు. ఆ వార్తలు అవాస్తవం అంటూ మళావిక రాసుకొచ్చింది. దీంతో చిరంజీవి సరసన మాళవిక నటించబోతున్నారనే ఊహాగానాలకు తెరపడింది. త్వరలోనే ఈ చిత్రంలో నటించబోయే కథానాయిక గురించి చిత్ర బృందం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

ప్రస్తుతం చిరంజీవి నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనిల్‌రావిపూడి దర్శకత్వంలో 'మన శంకరవరప్రసాద్ గారు' రూపొందుతోంది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది విడుదల కానుంది. అలాగే వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర' రానుంది. వీటితో పాటు శ్రీకాంత్ ఓదెల, బాబీ దర్శకత్వంలో రెండు ప్రాజెక్ట్‌లు లైనప్‌లో ఉన్నాయి. ఇక మాళవిక 'ది రాజాసాబ్' తో పలకరించేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రభాస్ హీరోగా రూపొందుతోన్న ఈ చిత్రం జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# శ్రీలంకలో బిజీగా పెద్ది టీం

జాన్వీ, రామ్‌చరణ్‌పై పాట చిత్రీకరణ

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్యాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'పై ప్రేక్షకుల్లో అంచనాలు పెంచుతున్నాయి. 'ఉప్పెన'తో సెన్సేషన్ సృష్టించిన బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే భారీ క్రేజ్ సంపాదించుకుంది. తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' టీమ్ ప్రస్తుతం శ్రీలంకలో కీలకమైన షెడ్యూల్‌లో బిజీగా ఉంది. అక్కడ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటపై ఓ అందమైన పాటను చిత్రీకరిస్తున్నారు. ఈ పాటకు ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో, ఇది విజువల్‌గా, మ్యూజికల్‌గా గ్రాండ్ ట్రీట్‌గా మారబోతోందని ఫిల్మ్‌నగర్ టాక్. రామ్ చరణ్ కూడా ఇటీవల శ్రీలంక బయలుదేరినట్లు సమచారం. ఇంతలో, శ్రీలంక లొకేషన్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. డైరెక్టర్ బుచ్చిబాబు సానా, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు కలిసి దిగిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఆ ఫోటోల్లో ఇద్దరూ ఒక పాత రైల్వే ట్రాక్ టన్నెల్ ముందు నిలబడి ఉన్నారు. ఈ లొకేషన్ చూసి ఫ్యాన్స్‌లో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఇది కేవలం సాంగ్ కోసం మాత్రమేనా? లేక సినిమాలో కీలకమైన యాక్షన్ లేదా ఎమోషనల్ సీక్వెన్స్‌కు సంబంధించిందా? అని ముచ్చటించుకుంటున్నారు. ఆ టన్నెల్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేకమైన భావోద్వేగ టచ్ ఇస్తుందని అంచనా. రత్నవేలు వంటి టాప్ సినిమాటోగ్రాఫర్ ఈ ప్రాజెక్ట్‌లో ఉండటంతో, విజువల్స్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటాయని ఫ్యాన్స్ నమ్మకం. బుచ్చిబాబు, రత్నవేలు ఇద్దరి కాంబినేషన్ పిక్స్ ఆ అంచనాలను మరింత పెంచాయి. మొత్తానికి, 'పెద్ది' టీమ్ శ్రీలంకలో ఫుల్ స్వింగ్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో చరణ్‌ను మల్టిపుల్ లుక్స్‌లో చూడబోతున్నారని టాక్. 2026 మార్చి విడుదల లక్ష్యంగా సినిమా శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుంటోంది.




# సినిమాల్లోకి స్టార్ వారసురాలు




ఎంట్రీ ఇస్తున్న మహేశ్ బాబు మేనకోడలు జాన్వీ

సినిమాల్లోకి మరో స్టార్ వారసురాలు ఎంట్రీకి రంగం సిద్దమైంది. సూపర్ స్టార్ కృష్ణ కుటుంబం నుంచి తొలిసారి హీరోయిన్ రంగ ప్రవేశం చేస్తుంది. సూపర్ స్టార్ మహేశ్ బాబు సోదరి , నిర్మాత మంజుల కూతురు జాన్వీ స్వరూప్ కథానాయికగా తెరపైకి రానున్నట్లు వార్తలు వైరల్ అవుతూ సినీ వర్గాల్లో పెద్ద చర్చగా మారింది.2010లో సందీప్ కిషన్ హీరోగా మంజుల దర్వకత్వంలో వచ్చిన మనసుకు నచ్చింది సినిమాతో 10 ఏండ్ల వయసులోనే బాలనటిగా మంచి గుర్తింపు సంపాదించుకున్న జాన్వీ ఆపై తన కెరీర్‌పై దృష్టి పెట్టి ఉన్నత చదువులు పూర్తి చేసి డ్యాన్స్ ఇత్యాది అన్ని రంగాల్లో తర్ఫీదు తీసుకుని మల్టీ టాలెంటెడ్ అని అనిపించుకుంది. అయితే.. సినిమాలలో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లుగా తాజాగా చేసిన గ్లామర్ ఫొటో షూట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. జాన్వీ గతంలో మనకు కనిపించిన దానికి విరుద్దంగా పూర్తిగా ఔట్ అండ్ ఔట్ స్టైల్, లుక్ మార్చి సరికొత్తగా ట్రెండింగ్ వేర్‌లో వివిధ డ్రెస్సింగ్లతో దర్శణమిచ్చి కృష్ణ, మహేశ్ బాబు అభిమానులను, నెటిజన్లను ఒకింత ఆశ్యర్యానికి గురి చేసింది. మరోవైపు కృష్ణ కుమారుడు దివంగత రమేశ్ బాబు వారసులు జమకృష్ణ, సైతం హీరో హీరోయున్లుగా వేర్వేరు చిత్రాలతో ఎంట్రీ ఇస్తున్న సమాచారం తెలిసిందే. ఇది ఇలా ఉండగానే ఇప్పుడు జాన్వీ కూడా సిద్ధమవుతుండడంతో కృష్ణ, మహేశ్ అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# మాస్ జాతరకు తిరుగులేదు

నటుడు రాజేంద్రప్రాసత్ వ్యాఖ్యలు వైరల్

రవితేజ నటించిన మాస్ జాతర సినిమాలో నటుడు రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషించారు. అయితే ఆ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమంలో సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ తాజా వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రవితేజ హీరోగా నటిస్తున్న 'మాస్ జాతర' సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో అన్ని మసాలాలు సరిగ్గా కలిసిన మాస్ సినిమా రాలేదు. ఆ లోటును తీర్చేది ఈ మాస్ జాతర అని విశ్వాసంగా తెలిపారు. అంతేకాకుండా, ప్రేక్షకులు థియేటర్‌లో ఈ సినిమాను చూస్తే ఖచ్చితంగా ఆనందంతో తేలిపోతారని అన్నారు. తన మాటలతో అందరినీ ఆశ్చర్యపరుస్తూ, ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోకపోతే నేను సినిమాల నుంచి తప్పుకుంటాను అని రాజేంద్ర ప్రసాద్ ఘాటుగా వ్యాఖ్యానించారు. తన కెరీర్‌లో ఎందరో తారలతో కలిసి పనిచేసినప్పటికీ, రవితేజతో ఇదే తన మొదటి కాంబినేషన్ అని చెప్పారు. రవితేజతో కలిసి పనిచేయడం ప్రత్యేక అనుభూతిగా ఉంది. మాస్ జాతర అనే అద్భుతమైన సినిమాను చేయడానికి ఇంత సమయం పట్టింది. దర్శకుడు భాను అద్భుతంగా తెరకెక్కించారు. నా పాత్ర గురించి ఇప్పుడే చెబితే థ్రిల్ పోతుంది , థియేటర్‌లో చూసి ఆనందించండని అన్నారు.




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.